


ESTD: 1999
www.voodayam.com

# వృదయం

వరంగల్ 07-08-2026 శుక్రవారం | సంపుటి : 11 | సంచిక : 242
SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur
Follow us on




## పుట్టుక నా చేతుల్లో లేదు..
## నా పోరాటం బీసీల కోసమే

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత హెచ్చరిక
- 1000 కార్లతో ఢిల్లీని ముట్టడిస్తాం
- బీసీలకు 50% రిజర్వేషన్ల కోసం 'ఛలో ఢిల్లీ'



**హైదరాబాద్, ఆగస్టు 6 (వృదయం) :** రాష్ట్రంలో సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'సామాజిక న్యాయ సంకల్ప సభ'కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సభ కోట్లాది మంది బహుజనుల, పేదల జీవితాల్లో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**బడ్జెట్ సమావేశాల్లోగా బీసీ బిల్లు ఆమోదించాలి**

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు విశ్రమించేది లేదని కవిత స్పష్టం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల లోపే బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి చట్టరూపం దాల్చేలా చూడాలని, లేనిపక్షంలో వెయ్యి కార్లతో 'ఛలో ఢిల్లీ' చేపట్టి కేంద్రంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. విమర్శలకు కవిత ఘాటు సమాధానం తన సామాజికవర్గంపై కొందరు చేస్తున్న విమర్శలను కవిత తీవ్రంగా ఖండించారు. "నేను బీసీల హక్కుల కోసం పోరాడుతుంటే అగ్రకులానికి చెందినదాన్ని అంటూ హేళన చేస్తున్నారు. ఏ కులంలో పుట్టాలనేది నా చేతుల్లో లేదు.. కానీ ఎవరి సంక్షేమం కోసం, ఎవరి న్యాయం కోసం పని చేయాలనేది మాత్రం నా చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం అంటే అగ్రకులాల అవకాశాలను లాక్కునేది కాదని, చరిత్రలో వచ్చిన అనేక ప్రజాస్వామ్య విప్లవాల్లో అగ్రకులాలలోని ప్రగతిశీలవాదులే కీలక పాత్ర పోషించారని ఆమె గుర్తు చేశారు.

**జయశంకర్ సార్ ఆకాంక్షను నెరవేరుస్తాం**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ మాటలను ఈ సందర్భంగా కవిత ఉదహరించారు. "భౌగోళిక తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక తెలంగాణ ఉద్యమాన్ని ఒకేసారి నడపడం సాధ్యం కాదని, రాష్ట్ర సాధన తర్వాత అంతే పవిత్రంగా సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలని జయశంకర్ సార్ చెప్పారు. ఆయన కన్న కలలను సాకారం చేసేందుకు, సామాజిక న్యాయం కోసం కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోరాడుతాం" అని కవిత పిలుపునిచ్చారు.

## విదేశీ పెట్టుబడులు రూ.30 లక్షల కోట్లు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (ఎఎంఎస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన ఖర్చుల వివరాలను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ పార్లమెంట్ వేదికగా వెల్లడించింది. 2021 నుంచి ఇప్పటివరకు ప్రధాని విదేశీ యాత్రల కోసం మొత్తంగా రూ.550 కోట్లకు పైగా వెచ్చించినట్లు రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.గతేడాది 23 దేశాల్లో పర్యటన

గత ఏడాది (2025)లో ప్రధాని మోదీ మొత్తం 23 దేశాల్లో అధికారిక పర్యటనలు చేశారు. ఇందులో అత్యధికంగా ఫ్రాన్స్ పర్యటనకు రూ.25 కోట్లు, బ్రెజిల్‌కు రూ.17 కోట్లు, అమెరికాకు రూ.16 కోట్లు, సౌదీ అరేబియాకు రూ.15 కోట్లు, చైనాకు రూ.10 కోట్లు, బ్రిటన్‌కు రూ.9 కోట్లు ఖర్చయినట్లు వెల్లడించారు. ఇవే కాకుండా మారిషస్, థాయ్‌లాండ్, శ్రీలంక, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి అనేక దేశాల్లో ప్రధాని పర్యటించారు.

రూ.30 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా..

ప్రధాని ఉన్నత స్థాయి పర్యటనలు ఇతర దేశాలతో ద్వైపాక్షిక, ప్రాంతీయ సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2021 నుండి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల సందర్భంగా జరిగిన ఒప్పందాల (MoUs) ఫలితంగా దేశంలోకి సుమారు 381 బిలియన్ డాలర్ల (రూ.30 లక్షల కోట్లకు పైగా) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) వచ్చినట్లు కేంద్రం స్పష్టం చేసింది.

## దూసుకెళ్లిన 'అగ్ని-4'



**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (ఎఎంఎస్) :** భారత రక్షణ సామర్థ్యానికి మరింత పదును పెడుతూ స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని4' ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది. ఒడిశాలోని చాందీపూర్ వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ITR) వేదికగా ఈ ప్రయోగాన్ని చేపట్టినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. లక్ష్యాలను సమర్థవంతంగా అందుకున్న క్షిపణి స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ (SFC) ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగిందని, పరీక్షలో నిర్దేశించుకున్న అన్ని రకాల ఆపరేషనల్, టెక్నికల్ పారామితులను అగ్ని4 క్షిపణి అత్యంత ఖచ్చితత్వంతో సాధించిందని అధికారులు స్పష్టం చేశారు. ఈ విజయవంతమైన ప్రయోగంతో దేశ రక్షణ సిద్ధత మరియు వ్యూహాత్మక దళాల సద్ధత మరోసారి నిరూపితమైందని రక్షణ శాఖ వెల్లడించింది.

# ప్రాజెక్టును వెనక్కి పంపిన కేంద్రం!



**హైదరాబాద్, ఆగస్టు 6 (వృదయం) :** గోదావరి జలాల్లో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక విజయం లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'పోలవరం బనకచర్ల' ప్రాజెక్టు ప్రతిపాదనలను పునఃపరిశీలన కోసం కేంద్రం వెనక్కి పంపడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రక పరిణామంగా అభివర్ణించింది. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర కృషి ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే అన్యాయాన్ని, నీటి కేటాయింపుల్లో ఎదురయ్యే నష్టాలను కేంద్రానికి వివరించడంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ప్రభుత్వం తెలిపింది. ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు, ప్రధాని కార్యాలయ (PMO) ఉన్నతాధికారులు మరియు కేంద్ర జల సంఘం (CWC) ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించి తెలంగాణ అభ్యంతరాలను బలంగా వినిపించారు. ఈ దౌత్యపరమైన కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించినట్లు స్పష్టమవుతోంది. ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలే ప్రామాణికం గోదావరి జలాల వివాదాల ట్రైబ్యునల్ (GWDT) ఇచ్చిన తీర్పులోని నిబంధనలను పరిశీలించాల్సి ఉందని, అలాగే తెలంగాణ వంటి ఎగువ రాష్ట్రాలపై ఈ ప్రాజెక్టు చూపే ప్రతికూల ప్రభావంపై సమగ్ర అధ్యయనం అవసరమని స్పష్టం చేస్తూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను తిప్పి పంపినట్లు సమాచారం. ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాల వాదనలు బనకచర్ల ప్రాజెక్టు మొదటి నుంచీ రెండు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారింది. సరైన అనుమతులు, చట్టబద్ధమైన ప్రక్రియలు లేకుండా గోదావరి నీళ్లను మళ్లిస్తే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలు తీవ్రంగా దెబ్బతింటాయని రేవంత్ సర్కార్ వాదిస్తోంది. మరోవైపు, తమ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు తీర్చడానికే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ పేర్కొంటోంది. రాజకీయంగా వేడెక్కిన వాతావరణం కేంద్రం నిర్ణయంతో తెలంగాణలో రాజకీయంగా తీవ్ర ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తాయి. ఢిల్లీ చర్చల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ తీవ్రంగా విఫలమయ్యాయని అధికార కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు గుప్పించడమే పనిగా పెట్టుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడం లేదని మండిపడ్డారు. కాగా, ఈ ఆరోపణలను బీఆర్ఎస్ ఖండించింది. తమ హయాంలో తెలంగాణ ప్రయోజనాలను ఎల్లప్పుడూ పరిరక్షించామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన నీటి రాజకీయాలు చేస్తోందని ప్రత్యారోపణలు చేసింది. గోదావరి జలాల పంపిణీ, బనకచర్ల ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాల మధ్య వాదనలు కొనసాగుతుండటంతో ఈ అంశం రాబోయే రోజుల్లో మరింత ప్రాధాన్యం సంతరించుకోనుంది.

## తెలంగాణ తల్లడిల్లుతోంది



**హైదరాబాద్, ఆగస్టు 6 (వృదయం) :** ఢిల్లీ కేంద్రంగా నడిచే పార్టీల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం మళ్లీ తీవ్రంగా దెబ్బతింటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు.

సామంతుల్లా ఢిల్లీకి కప్పం కడుతున్నారు

కష్టపడి భౌగోళిక తెలంగాణను సాధించుకున్నప్పటికీ, ప్రస్తుత పాలకుల వైఖరి వల్ల మళ్లీ ఢిల్లీ పెద్దలకు సామంతుల్లా కప్పం కట్టే దుస్థితి దాపురించిందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ సంపదను, నిధులను ఢిల్లీకి పంపించడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చేస్తున్నదేమీ లేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు.

**నీళ్లున్నా కాళేశ్వరం పంపులు ఆన్ చేయడం లేదు**

రాష్ట్రంలో ప్రస్తుతం పుష్కలంగా నీటి లభ్యత ఉన్నప్పటికీ, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. రైతాంగానికి సాగునీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.

## ఇంతే కదా...!









# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్టు 6....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల BRS పార్టీ కార్యకర్తలు సాకలి ఎల్లవ్వ గారి బంగారయ్య తల్లి నర్సమ్మ మరణించగా. 5న తిమ్మాపూర్ సర్పంచ్ గుజం గారి రాజు సోదరుడు గుజంగాస్వామి ప్రమాదవశత్తు నీట మునిగి మృతి చెందడం జరిగింది. ఇట్టి సమాచారాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు యువ నాయకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా నేడు తిమ్మాపూర్ బి ఆర్ ఎస్ నాయకుల సమక్షంలో ఇరు కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబాలకు తన కష్టార్జితంతో కొంత ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష అశోక్ గౌడ్. మాజీ సర్పంచ్ లింగం యాదవ్. మాజీ ఉపసర్పంచ్ నంద వెంకటస్వామి. ఉప సర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్. పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్. శివంపేట సర్పంచ్ వెంకటేష్, చెంది సర్పంచ్ ప్రవీణ్ గౌడ్. వార్డు సభ్యులు జనార్దన్. మైసమ్మ మల్లేష్ యాదవ్. మ్యాంగారి సంజీవ్ కుమార్.కార్యకర్తలు శ్రీశైలం. లక్ష్మణ్ యాదవ్. సురేష్ యాదవ్. రమేష్ యాదవ్. ఆంజనేయులు గౌడ్. సాయి గౌడ్. నర్సింలు. బాధిత కుటుంబ సభ్యులు..తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఆపద్బాంధవుడిగా జగ్గన్న

- **తల్లి బిడ్డలకు తన కారు లో తీసుకెళ్లి వైద్యం**

**సంగారెడ్డి వుదయం ప్రతినిధి**

ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం కూడా తన బాధ్యతేనని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి చాటారు. అర్ధరాత్రి సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చోటుచేసుకున్న ఘటన ఇందుకు నిదర్శనంగా నిలిచింది.నాలుగు నెలల పసి కందుకు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో ప్రవళిక అనే మహిళ తీవ్ర ఆందోళనకు గురైంది. ఇంట్లో వృద్ధులైన అత్తామామలు అనారోగ్యంతో బాధపడుతుండటం, డ్రైవర్‌గా పనిచేస్తున్న భర్త నుంచి వెంటనే స్పందన లేకపోవడంతో రాత్రివేళ రాపిడో ఆటోలో తన చంటిబిడ్డను తీసుకుని సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుంది.అయితే ఏ వార్డుకు వెళ్లాలో తెలియక వణికిపోతున్న ఎత్తుకుని ఆస్పత్రి ప్రాంగణంలో కన్నీటిపర్యంతమైంది. అదే సమయంలో ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తున్న జగ్గారెడ్డి ఆమెను గమనించారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఆయన తన కారులోనే తల్లీబిడ్డను ఎంసీహెచ్ కు తీసుకెళ్లారు. వైద్యులతో మాట్లాడి వెంటనే చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.వైద్యం ప్రాథమిక పరీక్షల్లో వ్యాక్సిన్ అనంతర ప్రభావంతో పాపకు ఫిట్స్ వచ్చినట్లు గుర్తించి చికిత్స అందించారు. అనంతరం ప్రవళిక భర్తతో ఫోన్‌లో మాట్లాడిన జగ్గారెడ్డి, వెంటనే ఆస్పత్రికి రావాలని సూచించారు.



ఈ ఘటనలో కనిపించింది కేవలం ఒక రాజకీయ నాయకుడి స్పందన మాత్రమే కాదు.. ఆపదలో ఉన్న ఓ తల్లి ఆవేదనను తనదిగా భావించిన మానవత్వం. అధికార హోదా ఉన్నా లేకపోయినా, అర్ధరాత్రి సమయంలో ఓ పేద కుటుంబానికి అండగా నిలిచి, స్వయంగా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం పలువురి ప్రశంసలు అందుకుంది.అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు సరైన మార్గదర్శకత్వం, సహాయక సిబ్బంది అవసరం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. సరైన సమయంలో స్పందించిన జగ్గారెడ్డి చర్యతో ఆ కుటుంబానికి ఊరట లభించిందని స్థానికులు పేర్కొన్నారు.ఒక తల్లి కన్నీటి వెనుక ఉన్న ఆవేదనను గుర్తించి, ఆపదలో వెంటనే అండగా నిలవడం..ప్రజాసేవలో మానవత్వానికి నిదర్శనమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అప్పాయిపల్లిలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను పరిశీలించిన కలెక్టర్



- **ఒక్క ఓటరు కూడా మిగిలిపోకూడదు - కలెక్టర్ హేమంత కేశవ్**

**అచ్చంపేట, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం పరిశీలించారు. గ్రామంలోని 254, 256, 258 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ల వివరాల నమోదు, ధ్రువీకరణ, డిజిటలైజేషన్ పనుల పురోగతిపై అధికారులతో ఆరా తీశారు.బూత్ లెవల్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్, గ్రామంలో మొత్తం 2,440 మంది ఓటర్లలో దాదాపు 2,000 మందికి ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని తెలుసుకున్నారు. మిగిలిన వారిలో కొందరి ఇళ్లకు తాళం వేసి ఉండడం, ద్వంద్వ ఓటర్లుగా నమోదు, మరణించిన వారి పేర్లు జాబితాలో ఉండడం వల్ల ప్రక్రియ ఆలస్యమైందని బీఎల్వోలు వివరించారు.కొంతమంది ఓటర్లకు ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలు అందలేదని గ్రామ సర్పంచ్, బీఎల్వోలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఒక్క అర్హుడైన ఓటరు కూడా మిగిలిపోకూడదని, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ పత్రాలు అందేలా చూడాలని, డోర్ లాక్ కేసులను మరోసారి పరిశీలించాలని, రెండు చోట్ల ఓటర్లు, మరణించిన వారి వివరాలను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ విజయ్ కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

- **కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**
- **ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**అచ్చంపేట, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, బోధన, మౌలిక వసతులు, పరిశుభ్రత, వసతి గృహం, భోజనశాల నిర్వహణను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠాల అవగాహన గురించి ఆరా తీశారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో బోధన చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం అందించాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పారిశుద్ధ్యం సరిగా ఉండేలా చూడాలని అన్నారు.గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యా ప్రమాణాల పెంపు, మెరుగైన ఫలితాల సాధనపై దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.



తనిఖీలో గ్రామ సర్పంచ్ విజయకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92వ జయంతి



- **గద్దర్ 3వర్ధంతి**
- **వివిధ సంఘాల నాయకుల నివాళులు**

**ఆందోల్ జోగిపేట్ వుదయం**

గురువారం పబ్బతి హనుమాన్ చౌరస్తా వద్ద ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు సంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు ఆందోల్ మల్లేశం బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు డిబి నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ యాస భాషతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం లో మొదటి మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సారి అని గుర్తు చేశారు తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ కాలుకు గజ్జ కట్టి తెలంగాణ వ్యాప్తంగా ఆట పాటలతో ధూమ్ ధామ్ చేసి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పోరాటం చేశారని ప్రజా లా హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో భిఆర్ఎస్ చాపల వెంకటేశం సారా శ్రీధర్ నాయకులు కరుణాకర్ దాసరి దుర్గయ్య మైనార్టీ నాయకులు రఫిక్ పరిపూర్ణం ఎర్రోళ్ల నర్సింలు సంజీవులు ప్రజా సంఘాల నాయకులు దీన బాంధవ్ ఆయా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైచారిక విప్లవ శిఖరం ప్రొఫెసర్ జయశంకర్!

- **ఆయన ఆశయ సాధనే ధ్యేయం కావాలి: సర్పంచ్ యూ. శ్వేత ఉద్ఘాటన**
- **గొర్లఖాన్ దొడ్డిలో ఉద్యమ స్ఫూర్తితో జయశంకర్ జయంతి వేడుకలు**

**గట్టు ఆగస్టు 06 (వుదయం బ్యూరో)**

ఆంధ్ర పాలకుల దోపిడీకి, వివక్షకు నిరంతరం నిరసన గళమెత్తి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దశాబ్దాల పాటు సగర్వంగా నిలబెట్టిన వైచారిక విప్లవ శిఖరం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని గొర్లఖాన్ దొడ్డి సర్పంచ్ యూ. సేకమ్మ (యూ. శ్వేత) స్పష్టం చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భావోద్వేగభరితంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అణచివేత నిర్బంధాలను తెంచుకుని తెలంగాణ కోట్లాది గొంతుకలు ఒక్కటై నిలబడటానికి భావజాల విప్లవాన్ని నూరిపోసిన దిశానిర్దేశకుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన అలుపెరుగని మేధోపోరాటం, నిబద్ధత, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన వెలిగించిన ఆత్మగౌరవ దివిటీని ముందుకు తీసుకెళ్లడమే భావితరాల ప్రథమ కర్తవ్యమని, మాటలకే పరిమితం కాకుండా ఆయన



ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, సామాజిక బాధ్యత, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి పౌరుడూ ఐక్యంగా ముందడుగు వేయాలని, సమష్టి పోరాటంతో గొర్లఖాన్ దొడ్డిని సమగ్ర వికాసానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మనం ఆ మహానీయునికిచ్చే అసలైన జయహో అని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ బొజ్జన్న నాయుడు, గ్రామ వ్యవసాయ అధికారి యు. నాగవేణి, వార్డు సభ్యులు రాధా మహేష్ నాయుడు, సుగుణ, శ్రీనివాసులు గౌడ్, శివాజీ యూత్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మల్లేష్‌లతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షులుగా పోతేదారి మహిపాల్**
- **యువజన సంఘం అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్**

**(వుదయం ప్రతినిధి) పాపన్నపేట,ఆగస్టు06:**

పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా పోతే దారి మహిపాల్ ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా సుంకరి కృష్ణ, కోశాధికారిగా టప్ప రాములు, ఉపాధ్యక్షులుగా ఆకుల రంగంపేట శ్రీనివాస్, సుంకరి హరీష్, కార్యవర్గ సభ్యులుగా ఆకుల శ్రీనివాస్, సుధాకర్, పోతేదారి మల్లన్న, దుర్గాప్రసాద్, దోసని పెద్ద సంగన్న,



సుంకరి కిష్టయ్యలను ఎన్నుకున్నారు. దీంతోపాటు యువజన సంఘాన్ని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అభిరామ్, ఉపాధ్యక్షులుగా సుంకరి సతీష్, అజయ్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, అనిల్ కుమార్, నితిన్, టప్ప కృష్ణ, రమేష్, దుర్గాప్రసాద్, ఆకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలి

- **ఆగస్టు 10న జైలు బరోను విజయవంతం చేయండి**
- **సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (వుదయం బ్యూరో):**



దేశ కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ఆగస్టు 10న జరుగుతున్న జైలు బరో కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు.1885 చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించిన 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచేలా చట్టాల్లో మార్పులు తెచ్చి బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు మేలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల కార్మికులపై పని భారం పెరిగి అధోగతి పాలవుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణల్లో భాగంగా లేబర్ కోడ్‌లకు ఫైనల్ రూల్స్ నోటిఫై చేసి అమలుకు తెస్తోందని తెలిపారు. సామాజిక భద్రత, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లతో పాటు భవన నిర్మాణ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, బీడీ వంటి అసంఘటిత కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన, ఐకెపి, విఆర్ఏ వంటి స్కీం వర్కర్ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పాలకులు 2.5 సంవత్సరాలు గడిచినా పరిష్కరించకపోగా, పోరాడే వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు విడనాడకపోతే దేశ కార్మిక వర్గం మొత్తం ఏకమై రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు వెంకటమ్మ, సుగుణ, కౌసల్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు లక్ష్మి, మానస, మాణిక్యమ్మ, అమీనా, శిరీష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు



**కల్వకుర్తి, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

కల్వకుర్తి మండలంలోని మార్చాల, జీడిపల్లి గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను అధికారులు గురువారం తనిఖీ చేశారు.డివిజన్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో హెచ్.ఏ.సి.ఏ ఫార్మర్ సెంటర్, లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణాల్లో డీఏపీతో పాటు ఇతర ఎరువుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ప్రతి వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎరువులు సకాలంలో, సరైన ధరకు అందేలా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.ఈ తనిఖీల్లో రెవెన్యూ డివిజన్ అధికారి జనార్దన్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు కే. మంజుల, తహసిల్దార్ ఇబ్రహీం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి!

- **ఆశయ సాధనకు విద్యార్థి లోకం పునరంకితం కావాలి**
- **ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో స్ఫూర్తిదాయకంగా ఆచార్య జయశంకర్ జయంతి**

**గద్వాల ఆగస్టు 06 (వుదయం కరస్పాండెంట్)**



తెలంగాణ స్వరాష్ట్ర సాధన సాధకబాధకాలను మేధోదనంతో నిర్దేశించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రగిలించిన దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఆయన ఆశయ సాధనే ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చంద్రమోహన్ ఉద్ఘాటించారు. గురువారం కళాశాల బీఏ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను అత్యంత వేడుకగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ శంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నిరంకుశత్వంపై చిన్ననాడే తిరుగుబాటు: ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ— ఆరవ తరగతి చదువుతున్న రోజుల్లోనే నిజాం నిరంకుశ పాలనను ధిక్కరించి, 'వందేమాతరం' నినాదాన్ని ఎలుగెత్తి చాటిన సమరశీలి జయశంకర్ సార్ అని కొనియాడారు. 1952 ముల్కీ ఉద్యమం నుండి ఆవిర్భావం వరకు 'నాన్ ముల్కీ-గో బ్యాక్', 'ఇడ్లీ సాంబార్-గో బ్యాక్' ఉద్యమాలకు ఆయనే వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. అత్యున్నత చదువు...

**మాతృభూమికే అంకితం:** ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ— బనారస్ హిందూ వర్సిటీలో ఎంఏ, ఉస్మానియాలో పీహెచ్‌డీ పట్టాలు పొందిన జయశంకర్ సార్, తన జ్ఞానాన్ని, జీవితాన్ని సంపూర్ణంగా తెలంగాణ పునర్నిర్మాణానికే ధారపోశారని స్మరించుకున్నారు. నాటి స్ఫూర్తితోనే నేటి యువత సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కే. భాస్కర్, జీ.టి. పద్మ, వి. పవన్ కుమార్, అధ్యాపకులు పి. తిరుపతయ్య, నాగరాజు, ధర్మ తేజ, సీహెచ్. శ్రీనివాస్, మహమ్మద్ రఫీ, సూపరింటెండెంట్ జి. రమేష్‌మరియు విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొని ప్రణామాలర్పించారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు



- **చిన్నమాసాన్‌పల్లిలో మందు పిచికారీ..**
- **పారిశుద్ధ్యంపై అవగాహన**

**రాయపోల్, ఆగస్టు 6 (వుదయం):**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రాయపోల్ మండలం చిన్నమాసాన్‌పల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ రేకుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో దోమలు, ఈగలు, పిచ్చిగడ్డి మొక్కల నివారణ కోసం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మందు పిచికారీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని వీధులు, ఖాళీ స్థలాలు, మురుగు కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు పిచ్చిగడ్డి మొక్కలు పెరగకుండా ఆయా ప్రాంతాల్లో మందు పిచికారీ చేసినట్లు చెప్పారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే సీజనల్ వ్యాధులను చాలావరకు నివారించవచ్చన్నారు. గ్రామ పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ, ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ రేకుల నర్సింహారెడ్డి తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు "నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్"

- **కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది**

**కోహీర్ ఆగస్టు 6: (వుదయం ప్రతినిధి )**



ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహానియుడని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా బలమైన పునాది వేశారని, ఆయన ఆలోచనలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నుంచి 133 మంది కార్యకర్తలతో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ విజయవంతం

**గండిపేట్ ఆగస్టు 06 (వుదయం)**

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" అత్యంత వైభవంగా, భారీ జనసందోహం మధ్య విజయవంతమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, మహిళలు, యువత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రతినిధులు సభకు తరలివచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 133 మంది కార్యకర్తలు భారీ ర్యాలీగా సభకు చేరుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభా ప్రాంగణమంతా సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు మద్దతుగా నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం అనేది కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని కులాలు, అన్ని వర్గాల ప్రజలకు అందాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిజమైన సామాజిక న్యాయం సాధించాలంటే తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వమే సరైన దిశ అని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలను తీసుకువచ్చి సభను విజయవంతం చేయడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. చివరగా "జై తెలంగాణ... జై కవితమ్మ... జై తెలంగాణ రక్షణ సేన" నినాదాలతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.



సభలో ప్రసంగించిన కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, సామాజిక న్యాయ తెలంగాణ సాధనే తమ ఉద్యమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సంకల్ప సభ దేశంలోని కోట్లాది మంది వెనుకబడిన వర్గాల జీవితాల్లో మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలు, మహిళలు, ఆదివాసీలు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులు సహా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ముస్లింల ఆర్థిక స్వావలంబన, ఆదివాసీలకు అడవులపై పూర్తి హక్కులు, ట్రాన్స్‌జెండర్లకు సంపూర్ణ హక్కులు కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన అవకాశాలు లభించేలా ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక న్యాయ సాధన కోసం 11 కీలక తీర్మానాలను సభ ఆమోదించింది. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు, మహాత్మా జ్యోతిరావ్ పూలే దంపతులకు భారతరత్న, ప్రొఫెసర్ జయశంకర్‌కు పద్మవిభూషణ్, ఎస్సీ-ఎస్టీ నిధులను వారి అభ్యున్నతికే వినియోగించడం, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, మహిళలు, మైనారిటీలు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలను అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించారు.సభ ముగింపులో నాయకులు, కార్యకర్తలు సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సంకల్పించారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సామాజిక న్యాయ సభలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. వచ్చే ఏడాది ఆగస్టు 6 నాటికి ఉద్యమ పురోగతిని సమీక్షిస్తూ, సమాన హక్కులు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ప్రజలతో కలిసి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని నాయకులు ప్రకటించారు.

# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**రాయపోల్, ఆగస్టు 6 (వుదయం):**

ఉపాధ్యాయులు, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తేదీ నుంచి దశలవారీ పోరాట కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి తెలిపారు. రాయపోల్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు విద్యా వ్యవస్థకు సంబంధించినవేనని, వాటి పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందాల్సిన పీఆర్సీ, డీఏలు తదితర ఆర్థిక ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యాశాఖ అధికారుల విధానాల కారణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

జీవో నంబర్-25ను వెంటనే సవరించి సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు జిల్లాలోని ఉపాధ్యాయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి. శివలింగం, మండల అధ్యక్షుడు పి. శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా నాయకుడు పి. రాజనర్సింహులు, ఉపాధ్యాయులు విజయ, శివకుమార్, విల్సన్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రతి మంగళ, శుక్రవారాల్లో 'డ్రై డే'

- **దోమల నివారణకు ప్రజలు సహకరించాలి:చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి**



**చేవెళ్ల,ఆగస్టు6(వుదయం):**
దోమల వృద్ధిని అరికట్టి డెంగ్యూ,మలేరియా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు గురువారం చేవెళ్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రతి మంగళ వారం, శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలు తమ ఇళ్లు, కార్యాలయాలు, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాలు, పూల కుండీలు తదితర వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు.నీటి ట్యాంకులను తరచూ పరిశీలించి మూతలు సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెట్ల కొమ్మలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వెంటనే తొలగించాలని, దోమల లార్వా ఉన్న ప్రాంతాలను గుర్తిస్తే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచి, రక్షిత మంచినీటిని మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు.జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.ప్రతి కుటుంబం 10 నిమిషాలు కేటాయించాలిప్రతి మంగళవారం, శుక్రవారం కుటుంబ సభ్యులు కనీసం 10 నిమిషాలు కేటాయించి ఇంటి పరిసరాలను పరిశీలించి నీటి నిల్వలను తొలగించాలని పురపాలక సంఘం అధికారులు ప్రజలను కోరారు.ప్రతి మంగళవారం,శుక్రవారం -డ్రై డే పాటిద్దాం.. దోమల వ్యాధులను నివారిద్దాం అని ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీ సంజీవని సహకార సంఘం డైరెక్టర్లు ఏకగ్రీవ ఎన్నిక

- **తొమ్మిది పదవులకు తొమ్మిది నామినేషన్లు – ఎన్నికైన డైరెక్టర్లకు ఎన్నికల అధికారి అభినందనలు**

**ముషీరాబాద్,ఆగస్టు 6(వుదయం)**
సికింద్రాబాద్ పార్సీగుట్ట లో శ్రీ సంజీవని పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ నూతన డైరెక్టర్ల మండలి ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల దాఖలు ముగిసింది. తొమ్మిది డైరెక్టర్ పదవులకు గాను మొత్తం తొమ్మిది మంది సభ్యులు మాత్రమే సాయంత్రం వరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఏ.ఎస్. భాస్కర్ గిరి ప్రకటించారు.
ఈ నామినేషన్ పత్రాలు, ప్రతిపాదకుల వివరాలను పరిశీలించిన అనంతరం ఎన్నికైన డైరెక్టర్లుగా సాయ దత్తానందం, కె. భాస్కర్ గౌడ్, జక్క శ్రీహరి బాబు, బిట్ల శ్రీనివాస్ రెడ్డి, హనుమండ్ల బాబురావు, ఎస్. రామ్‌కిషోర్, మెరోజు జ్యోతి, కె. సాగరిక, కె. శ్రావణి పేర్లను అధికారికంగా ప్రకటించారు.
ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఏ.ఎస్. భాస్కర్ గిరి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.డైరెక్టర్లుగా తమ బాధ్యతలను నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత, సేవాభావంతో నిర్వహిస్తూ సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి విశేష కృషి చేయాలని సూచించారు.అలాగే నేడు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు సంఘ అధ్యక్షుడితో పాటు ఎనిమిది మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అడాక్ కమిటీ సభ్యులకు, హైదరాబాద్ జిల్లా డీసీఓ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియలో సంఘ వ్యవస్థాపక సభ్యుడు పీ. యాదగిరి, కె. నాగ సాయితో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## పెయింటింగ్ కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటాం



**గుమ్మడిదల, ఆగస్టు 6 (వుదయం):**
పెయింటింగ్ కార్మికుల సంక్షేమం, యూనియన్ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు.గుమ్మడిదల మండలంలోని శ్రీ మల్లికార్జున పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సీజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పెయింటింగ్ కార్మికుల సంక్షేమంతో పాటు యూనియన్ అభివృద్ధికి భవిష్యత్తులోనూ అండగా నిలవాలని నాయకులను కోరారు. అనంతరం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మికుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కృష్ణవంశీ, ఉపాధ్యక్షుడు నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కార్యదర్శులు శివకుమార్, శీతల నర్సింలు, కోశాధికారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దూసకల్ గ్రామంలో దుమ్మురేపిన బోనాల జాతర

- **అమ్మవారి భక్తిలో మునిగిన గ్రామం**
- **డప్పు చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాలు..**
- **వేలాది భక్తుల సందడి మధ్య అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం**
- **అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి**
- **ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా, నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జరిగిన ఈ మహోత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో మహిళలు సంప్రదాయ బోనాలను సమర్పించగా.. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, తొట్టేల సాంస్కృతిక కార్యక్రమాలతో దూసకల్ గ్రామం మొత్తం ఆధ్యాత్మిక ఊరేగింపు సంతరించుకుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని బోనాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక వర్షాలు బాగా పడి ,పాడి పంటలు మరియు ప్రతి కుటుంబం కృపాకటాక్షాలు దూసకల్ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఐకమత్యం గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ,వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారుఅమ్మవారి ఆశీస్సులతో దూసకల్ గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. KP



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఆవిష్కరణ



**దుండిగల్, ఆగస్టు 6, (వుదయం ప్రతినిధి )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ సింహపురి కాలనీలో బి అర్ ఎస్ సీనియర్ నాయకులు అంజనీ కుమార్ యాదవ్ , వేముల శ్రీనివాస్, దత్తాత్రేయ, సాంబా శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం. ఆయన కలలు కన్న ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడారని, ఆ మహనీయుని ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని, జయశంకర్ సార్ ఆశయాలు, కేసీఆర్ కృషి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వీరేష్ ను కలిసిన పూజిత ఎన్క్లేవ్ అధ్యక్షులు



**బాచుపల్లి, ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి ),**
బాచుపల్లి పూజిత ఎన్క్లేవ్ లో జరిగిన ఎలక్షన్స్ లో రెసిడెంట్ రిప్రజెంటేటివ్ ప్యానెల్ నుండి అధ్యక్షుడిగా గెలిచిన అనంతుల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రేపాల శ్రీనివాస్ రావు చౌదరి, సహాయ కోశాధికారి నాగార్జున కంభం ప్యానల్ సభ్యులు
తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ వారిని అభినందించి సన్మానించారు.గెలిచిన ప్యానెల్ అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగం అవ్వాలని తెలిపారు. అధ్యక్షులు అనంతుల విద్యాసాగర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎల్లప్పుడు కాలనీ వాసులకి అందుబాటులో ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో శరత్, అమర్, నరేంద్ర, రాజు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, ఉదయ్, సాయి, బాలకృష్ణ,
ఏ కె రావు, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ సంతకం ఫోర్జరీ ఆరోపణలు

- **స్పందించిన న్యూ ఏరా, హైందవి కాలేజీల యాజమాన్యం**
- **"హైందవి కాలేజీకి సంబంధించిన ఒక్క ఫోర్జరీ సంతకం కూడా రుజువైతే.. నేను నేరుగా చంచల్‌గూడ జైలుకే వెళ్తా" – గడ్డం శ్రీనివాస్ యాదవ్**

**ముషీరాబాద్,ఆగస్టు 06(వుదయం)**
హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఫైర్ ఎన్‌ఓసీ (NOC) సమర్పించారనే ఆరోపణలపై నమోదైన కేసు నేపథ్యంలో న్యూ ఏరా కాలేజీ ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్, హైందవి కాలేజీ ప్రతినిధి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించి తమ వాదనను వెల్లడించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థలకు సంబంధించిన అన్ని అనుమతులు, ధ్రువపత్రాలు, అధికారిక పత్రాలను పూర్తిగా చట్టబద్ధమైన విధానంలోనే సంబంధిత శాఖలకు సమర్పించామని స్పష్టం చేశారు. ఫోర్జరీ, నకిలీ పత్రాల సమర్పణ వంటి అక్రమాలకు తమ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా అక్రమాలు లేదా మోసం జరిగి ఉంటే, దానిపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. హైడ్రా నుంచి తమకు నోటీసు అందిందని, ఆ నోటీసుకు అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలతో చట్టపరంగా సమాధానం ఇస్తామని తెలిపారు. దర్యాప్తు సంస్థలకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని వెల్లడించారు. హైందవి కాలేజీ ప్రతినిధి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. "హైందవి కాలేజీకి సంబంధించిన ఒక్క ఫోర్జరీ సంతకం అయినా రుజువైతే.. నేను స్వయంగా నేరుగా చంచల్‌గూడ జైలుకే వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. చట్టం ముందు మేము బాధ్యత వహిస్తాం" అని సవాల్ విసిరారు.పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ఫీజులతో అందించాలనే లక్ష్యంతో తమ విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలాది మంది విద్యార్థులు తమ కళాశాలల ద్వారా ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు.ఆరోపణలు రుజువు కాకముందే తమ విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుని ఒత్తిడి తీసుకురావడం, ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రచారం చేయడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.





## కమ్యూనిటీ ఇంకుడు గుంత పనులకు ముగ్గు కార్యక్రమం



**మెదక్ జిల్లా వుదయం**
నిజాంపేట మండల పరిధిలోని చౌకత్‌పల్లి గ్రామంలో గురువారం కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణ పనుల ప్రారంభానికి ముగ్గు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, ఎంపీఓ రజనీకాంత్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, గ్రామ సర్పంచ్ సునీత, గ్రామ కార్యదర్శి జితేందర్, ఆశా వర్కర్ సునీత, సూర్య నాయక్, నరేష్‌నాయక్, లాల్య నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధుల కోసం దిల్లీకి కాకపోతే ఎక్కడికి వెళ్లాలి?: ఆది శ్రీనివాస్



హైదరాబాద్: రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకే సీఎం రేవంత్ దిల్లీకి వెళ్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను ఆయన తిప్పికొట్టారు. కేంద్రం నుంచి నిధుల కోసం దిల్లీకి వెళ్లకపోతే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు.
''జాతీయ పార్టీగా చేస్తున్నామంటూ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మీరు మార్చలేదా?దిల్లీలో పార్టీ కార్యకలాపాల కోసం కోట్ల రూపాయలతో ఓ భవనం ఏర్పాటు చేసుకోలేదా?తెలంగాణ పేరుతో ఉన్న బంధం తెంచుకున్న వాళ్లు ఇవాళ జాతీయ పార్టీ గురించి మాట్లాడుతున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని మర్చిపోయారు. ప్రజల ప్రయోజనాల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రాజీపడరు. అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయినా బీఆర్ఎస్ ఓటమిపై ఆ పార్టీ పోస్టుమార్టం చేసుకోలేదు. కేటీఆర్ ఫ్రస్ట్రేషన్‌తో విమర్శలు చేస్తున్నారు'' అని ఆది రెడ్డి శ్రీనివాస్ అన్నారు.

## సిఎంసీ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6, (వుదయం ప్రతినిధి ):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిఎంసీ నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరు చేయించగా ఆ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా హన్మంత్ రెడ్డి పాల్గొని శంకుస్థాపనచేసారు. మంజూరైన పనుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుండి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుండి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, యూజీడీ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొట్టిపారేసిన రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్: రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకే సీఎం రేవంత్ దిల్లీకి వెళ్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను ఆయన తిప్పికొట్టారు. కేంద్రం నుంచి నిధుల కోసం దిల్లీకి వెళ్లకపోతే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ''జాతీయ పార్టీగా చేస్తున్నామంటూ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మీరు మార్చలేదా? దిల్లీలో పార్టీ కార్యకలాపాల కోసం కోట్ల రూపాయలతో ఓ భవనం ఏర్పాటు చేసుకోలేదా?తెలంగాణ పేరుతో ఉన్న బంధం తెంచుకున్న వాళ్లు ఇవాళ జాతీయ పార్టీ గురించి మాట్లాడుతున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని మర్చిపోయారు.

## జిన్నారం కోడకంచిలో ఘనంగా బోనాల వేడుకలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న పటాన్చెరువు ఎమ్మెల్యే జిఎంఆర్**

**జిన్నారం ఆగస్టు6 (వుదయం ప్రతినిధి)**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో టీం భజరంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ, తొట్టెల ఊరేగింపులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతి తో పాటు గ్రామదేవతల చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురివాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ కౌన్సిలర్లు స్థానిక నాయకులు యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కొడకంచిలోజిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచిలో ఆషాఢమాస దుర్గమ్మ పోచమ్మ బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, ఉన్యాల శ్రీలత నాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఇరాన్ యుద్ధం తెచ్చిన తంటా

అమెరికాఇరాన్ మధ్య ఘర్షణలు అటు ప్రపంచాన్ని.. ఇటు ఆ రెండు దేశాలను అన్ని రకాలుగా దెబ్బతీస్తున్నాయి. ఈ యుద్ధం కారణంగా సైనిక శక్తి అయిన అగ్రరాజ్యం వద్ద క్షిపణి నిల్వలు పడిపోతున్నాయని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. అధ్యక్షుడి అధికారిక నివాసం క్యాంప్ డేవిడ్‌లో జరిగిన సమావేశంలో ఇదే అంశంపై డొనాల్డ్ ట్రంప్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మధ్య వాగ్వాదం జరిగిందని సమాచారం (Trump confronted Hegseth). తరిగిపోతున్న నిల్వలపై తనకు పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వలేదని మంత్రిపై అధ్యక్షుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం (Iran War) ప్రారంభమైన దగ్గరి నుంచి అధ్యక్షుడు, రక్షణమంత్రి మధ్య పెరుగుతోన్న అంతరాన్ని ఈ వ్యవహారం వెల్లడి చేస్తోందని పేర్కొంది. కీలకమైన ఆయుధాల కొరత కారణంగా ఇరాన్‌పై పూర్తిస్థాయిలో దాడులు చేపట్టలేని పరిస్థితి వచ్చిందంటూ హెగ్సెత్ (Pete Hegseth)పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆయుధాల కొరత సమస్య పరిష్కారమవుతుందని తాను భావించానని, కానీ అది అలాగే ఎందుకు ఉందో తనకు సమాధానం ఇవ్వాలని మండిపడినట్లు సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనం పేర్కొంది.


**IN THE COURT OF III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**OS. No. 183 OF 2026**
Between:
Smt. Rallapalli Aparna & another ...Plaintiffs
AND
1) The Tahsildar, Secunderabad Mandal Hyderabad
2) All Concerned ...Defendants
**NOTICE**
To, All Concerned
The above suit is filed to declare the plaintiffs as the legal heirs of Late. Bitragunta Venkateshwara Rao and Late. Bitragunta Sujatha in respect of the suit schedule A & B properties. The suit stands posted to 20.08.2026. Anyone having objection can appear in person or through advocate on the said date at 10.30.am.
Take notice accordingly.
**//BY THE ORDERS OF HON'BLE COURT//**
**D.V. PADMAJA**
**Advocate**
**A-28, A-Lane, DD Colony**
**Hyderabad-500013**
**Ph: 9705602038**



**IN THE COURT OF THE V- JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**OS.NO.641 OF 2026**
BETWEEN:
1. Mrs.Sunkara Kanaka Durga Rani, W/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 65 years, R/o. 8-4-300/3 and 3/1, Flat No.3502, Vasavi Brindavanam, Fathe Nagar. Erragadda, Sanathnagar, Hyderabad Telangana-500018.
2. Mrs. Sunkara Suneetha, D/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 46 years, R/o. 2-140, Plot No.16 &17, Bhavani Residency, Chinna Avutapalli,Gannavaram Mandal, Chinna Avutapalli, Krishna District, Andhra Pradesh-521286.
Also presently residing at, 22325 Valencia Dr, Little Elm Texas - 75068
3. Mrs. Sunkara Sowmini, D/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 45 years, R/o. 8-3-677/33 Sri Krishnadevaraya Nagar, HDFC Bank ATM, Yellareddyguda, Hyderabad, Telangana - 500073
4. Mrs. Kolasani Mallika, D/o Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o.43 Years, R/o. 8-4-300/3, Tower-3, F.No-3604, Vasavi Brindavanam, Hyderabad, Telangana-500018
...Plaintiffs
**AND**
1. The Tehsildar, Khairthabad Mandal, Hyderabad District.
2. ALL CONCERNED ...**Defendants**
To
The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S.No.641OF 2026 on the file of the HON'BLE COURT OF THE IV-JUNIOR CIVIL JUDGE , CITY CIVIL COURT, AT HYDERABAD for Declaration of Legal Heirs. Plase take notice that the above O.S is stands posted to 21-08-2026 for your appear in person or through Counsel, the above sut will be heard and determined accordingly.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
**Sd/- ADAPA V SUBBARAYUDU**
**ADAPA LAKSHMIKANTAM, Advocates**
**FINNLEX LAW LLP**
**#403, 4TH Floor, Aalts A&M Trade center, Himayat Nagar Hyderabad-29**
**Ph. No. 9908099555**



**IN THE COURT OF THE HON'BLE Ist Addl. JUNIOR CIVIL JUDGE Cum JUDICIAL MAGISTRATE, COURT AT: L.B. Nagar**
**O.S.No. 553 OF 2026**
Between:-
1. Smt. Chilukuri Srilatha W/o. Late Chilukuri Sheshabhushanam Sharma,
2. Smt. Rayaprolu Annapurna W/o. Rayaprolu Venkata Ramana, D/o. Late Chilukuri Sheshabhushanam Sharma,
3. Smt. Kuvvuri Aparna W/o. Kuvvuri Sundara Ram Prasad Sharma, D/o. Late Chilukuri Sheshabhushanam Sharma,
4. Smt. Chilkurui Arundhathi W/o. Ganagdhar Sharma, D/o. Late Chilukuri Sheshabhushanam Sharma,
Above all are , R/o. 4-101, VTC Nadergul, Via, Ragnnaguda, X Road Nadergul, Balapur Mandal, K.V. Rangareddy Dist., Telangana State.
5. Smt. Jajala Akhila W/o.Jajala Raghavendra Srivathsav, D/o. Late Chilukuri Sheshabhushanam Sharma, R/o. 1-49, Rachelapalle, Mahabubnagar Dist.
**... Plaintiff/Petitioners Nos. 1 to 5**
AND
1). The Tahsildar, MRO, Balapur, (M) R.R. District.
2). All Concerned ... Defendants
To,
All Concerned
This is to inform the General Public that the plaintiff's are filed the above suit for declaration to declare him as legal heir's of deceased of LATE CHILUKURI SHESHABHUSHANAM SHARMA S/o. LATE CHILUKURI LAXMI NARSIMHA SHARMA. The said suit is posted on 24-08-2026 at 10:30 A.M, if anybody has any objections kindly appear before the above Hon'ble Court on 24-08-2026 at 10:30 A.M, either in person or through advocate, failing which the matter will be decided in your absence as per law.
**//BY ORDER OF THE COURT//**
**Sd/- HARI PRASAD**
**& P. PRADEEP KUMAR Advocate's**
**# Flat No. 803, 8th Floor Raghav Ratna Towers, Abids, Hyderabad (T.S)-01.**
**Ph.No. 8977860833.**



**పాస్పోర్టు పోయినది**
వేముల.మహేష్ జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి.ఇంటి నెంబర్ 3-82/2, పాస్పోర్ట్ నెంబర్ఎస్1937403, 19/07/2026 రోజున తిమ్మా పూర్ నుండి ధర్మపురికి వెళ్లే మార్గమధ్యలో ఒరిజినల్ పాస్ పోర్ట్ లు పోయి నవి.ఎవరికైనా దొరికినచో కింది ఫోన్ నంబరకు 8179543168 సంప్రదిం చగలరు.దొరికిన వారి కి తగిన పారితోషికం ఇవ్వబడును.




## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటా

"ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ నేను బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తా. నేను అక్కడికి వెళ్ళేది అధికారం కోసం కాదు..దేశాన్ని అభివృద్ధి, లౌకికవాదం, శ్రేయస్సు మార్గంలో తిరిగి నడిపించడం కోసమే.. నేను అక్కడికి వెళ్తున్నా. నాకు తెలుసు, వాళ్లు నన్ను జైల్లో పెట్టొచ్చు లేదా చంపేయొచ్చు, అయినా నా వాళ్లతో ఉండటానికి నేను ఇంటికి తిరిగి వెళ్తాను.. డిసెంబర్ మా విజయానికి సంబంధించిన నెల. అందుకే, ఆ నెలలో తిరిగి వెళ్లాలనుకుంటున్నాను. నేను ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాల్సి రావచ్చు. అది నాకు తెలుసు."

- షేక్ హసీనా, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని

## వే'మన'పద్యం

ఉత్తముని కడుపున నోగు జన్మించిన
వాఁడె చెఱకు వాని వంశమెల్లఁ
ఎజెఱకు వెన్నుపుట్టి చెరపదా! తీపెల్ల
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# ప్రజా యుద్ధనౌకకు నివాళి

గుమ్మడి విఠల్ రావు (గ ద్ద ర్) భౌతికంగా మన మధ్య లేక మూడేండ్లు పూర్తయినా, ఆయన స్వరం మాత్రం మౌనమవ్వలేదు. ఆయన పాటలు, భావజాలం, ప్రజలతో మమేకమైన జీవితం ఇప్పటికీ ఉద్యమాలకు స్ఫూర్తినిస్తున్నాయి. ప్రజల బాధను పాటగా, పాటను పోరాటంగా, పోరాటాన్ని చరిత్రగా మలిచిన అరుదైన ప్రజా వాగ్గేయ కారుడు గద్దర్. దాదాపు ఆరు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై, నక్సల్బరీ ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, దళిత–బహుజన ఉద్యమం, ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమాలు, సాంస్కృతిక ఉద్యమాలకు తన గాత్రంతో ఊపిరి పోశారు. 'బండెనక బండి కట్టి...', 'భద్రం కొడుకో...', 'మదన సుందరి...', 'భారతదేశం భాగ్యసీమరా...', 'దళిత పులులమ్మా...', 'అడవి తల్లికి వందనం...' 'మల్లె చెట్టుకు పందిరివోలె' వంటి వందలాది పాటలు ప్రజా ఉద్యమాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన ఆలపించిన 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా... పోరు తెలంగాణమా...' అనే గీతం ఉద్యమానికి అపూర్వ మైన సాంస్కృతిక శక్తిని అందించింది. ఆ పాట అనంతరం తెలంగాణ ఉద్యమం మరింత వేగం పుంజుకుందని చెప్పడం అతిశయోక్తి కాదు. నిజామాబాద్, హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన గద్దర్, కొంతకాలం కెనరా బ్యాంకులో ఉద్యోగం చేసినప్పటికీ, ప్రజా ఉద్యమాలే తన జీవిత లక్ష్యమని నిర్ణయించుకున్నారు. 1971లో దర్శకుడు బి. నరసింగరావు ప్రోత్సాహంతో రచించిన 'ఆపర రిక్షా' ఆయన తొలి పాట. అనంతరం విడుదలైన తొలి ఆల్బమ్ 'గద్దర్' ఆయనకు శాశ్వత నామధేయంగా మారింది. 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై జరిగిన హత్యాయత్నం భారత గ్రామాల నుంచి నగరాల వరకు 'శబ్దం' వంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో నాటారు. జిల్లాల వారీగా సాంస్కృతిక బృందాలను ఏర్పాటు చేసి, పాటలు, నాటికలు, సభల ద్వారా ఉద్యమాన్ని సామాన్య ప్రజల జీవితంలో భాగం చేశారు. .గద్దర్ జీవితమంతా పోరాటమే. విప్లవ ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు 2004లో అప్పటి ప్రభుత్వం–పీపుల్స్ వార్ మధ్య జరిగిన శాంతి చర్చల్లో మధ్యవర్తిగా కీలక పాత్ర పోషించారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తన ఆలోచనలను విస్తరించుకుంటూ, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, కుల నిర్మూలన, ప్రజాస్వామ్య హక్కుల కోసం తన గళాన్ని నిరంతరం వినిపించారు. జీవితాంతంలో సామాజిక సమగ్రత, క్రీడాకారిణులపై లైంగిక వేధింపులు, బిల్కిస్ బానో కేసు వంటి మానవ హక్కుల అంశాలపై కూడా తన ఆవేదనను బహిరంగంగా వ్యక్తం చేశారు. ఆయన.భౌతికంగా గద్దర్ మన మధ్య లేక పోయినా, ఆయన గళం ఇంకా ప్రజల గొంతుల్లో వినిపిస్తూనే ఉంది. ఆయన పాటలు ఇంకా ఉద్యమాల్లో మారుమోగుతూనే ఉన్నాయి.

## రచనలు పంపండి

ఉదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020




# కేంద్రానికి దిమ్మతిరిగింది

బొద్దింకల యుద్ధం తొలి విజయం దేశ రాజకీయాల చరిత్రలో కొత్త అధ్యాయం రచించింది. ఎన్నికల సంఘాన్ని సాధనంగా చేసుకుని 'సర్' తొలగింపులు, ఈవీఎం అవకతవకలతో రాష్ట్రాల్లో గెలుపొంది 2024 ఎదురుదెబ్బను తిరగేసినట్టు గొప్పలు పోతున్న బీజేపీ–ఆరెస్సెస్‌లను ఒక్కసారిగా హడల గొట్టింది. తలతిరిగితే గానీ తత్వం బోధపడదన్నట్టు ప్రధానమంత్రి వీడియోలు విడుదల చేస్తూ యువత పట్ల తన అభిమానాన్ని చెప్పుకోవలసి వచ్చింది. నెలల తరబడి పట్టించుకోని పరీక్షల అవకతవకలపై చెంపలేసుకోవలసి వచ్చింది. ససేమిరా కుదరదని తిరస్కరించిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండును అంగీకరించవలసి వచ్చింది. కంటితుడుపుగా ఏదో లీకేజీలకు శిక్షలు, జరిమానాలు పెంచుతూ ఆగమేఘాల మీద బిల్లు తేవలసి వచ్చింది. బొద్దింకలనే వారి నిరసన ప్రభావం తెలియడానికి ఇవన్నీ ఉదాహరణలు. మొదటిసారిగా నిరుద్యోగ యువతను బొద్దింకలని పిలిచి నొప్పించిన ప్రధాన న్యాయమూర్తిగారే నిరసనపై నిర్బంధాన్ని విచారించడానికి సమయం లేదని నిరాకరించి మళ్లీ తన మాటలను వక్రీకరించారని ఒకటికి రెండుసార్లు సంజాయిషీ ఇచ్చు కోవలసి వచ్చింది. నెలన్నర రోజులు నిరసనలు, నిరాహారదీక్షలు జరిగినా ప్రైంటైమ్‌లో చూపేందుకు మనసు రాని బడా మీడియా పతాక శీర్షికల్లో చోటు కల్పించాల్సి వచ్చింది.విద్యార్థులు కొన్ని మీడియా సంస్థలపై దాడి చేయడం సమర్థనీయం కాకున్నా అందుకు వాటి వైఖరి వల్లనే అలాంటి పరిస్థితి వచ్చిందని ప్రపంచమంతా భావించక తప్పలేదు. ప్రముఖ ఛానళ్లు పత్రికలు తొక్కిపట్టాలని చూసినా ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ఇతర ప్రచార పద్ధతులతో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోవచ్చని తేలిపోయింది. ఉద్యమాలకు ఊపునివ్వడానికి విభిన్న శక్తులు వ్యక్తుల పాత్ర ఏమిటో సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష తోడవడం బట్టి విదితమైంది.యూపీ బీజేపీ మాజీ ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ కుమార్తె యశస్విని రాజ్‌సింగ్ కూడా లీకేజికి వ్యతిరేకంగా ఆందోళనను బలపర్చడం, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా అపహాస్యం చేయడం, అస్సాం రెవెన్యూ మంత్రి కేశవ్ కుమార్తె మిలింద కూడా ఉద్యమంలో పాల్గొనడంపై ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ సమర్థించుకోలేకపోవడం మరో అంశం. దు. ఎందుకంటే అధికారిక వేదికలపై చెబితే ప్రపంచమంతా చూస్తుంది. ఈ ఉద్యమం కారణంగా మోడీకి గతంలో ఉన్న పట్టు సడలిందని ఇప్పటికే అంతర్జాతీయ వార్తాసంస్థలు భారీగా కథనాలు ఇస్తున్నాయి. కనకనే ఇటు బుజ్జగింపు మాటలు, అటు సాయుధ బలాల ప్రయోగం ద్వంద్వక్రీడగా సాగించారు. ఆఖరుకు రాజీనామా చేసిన ప్రధాన్ కూడా తన తప్పులేకున్నా ఏదో బాధతో బాధ్యత గల ఆరెస్సెస్ వాదిగా పదవి వదులుకున్నాననే బిల్డప్ ఇచ్చారు.ఆయనకు జయజయ ధ్వానాలు పలికిన బీజేపీ పెద్దలు దాన్ని కొనసాగించే ప్రయత్నం చేశారు. ఇదంతా వ్యూహాత్మకంగా జరిగింది. . వేడీ పెరిగాక పథకం ప్రకారం సభలో మాట్లాడి ఎదురు దాడి చేయడం మోడీ స్టయిల్. పని విభజనలో దానికి రంగం సిద్ధం చేయడం అమిత్ షా పాత్ర. కచ్చితంగా ఇప్పుడూ అదే జరుగుతున్నది. ఇద్దరు నేతలూ సభకు రాకుండా రాజకీయ బాధ్యత దాటేశారు. ఉత్తుత్తి చట్టం ఒకటి తెచ్చి వీడియోలతో కాలక్షేపం చేస్తారు. రాహుల్‌గాంధీనో, ప్రియాంకనో మాట్లాడిన వాటిపై రాద్ధాంతం చేస్తూ కాలం గడుపుతారు.

# ఆ హింసకు అంతం లేదా?

భార్యానాలోని ఫరీదాబాద్‌లో ఓ ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 29 ఏళ్ల ఉపాధ్యాయురాలిని స్టాకింగ్ చేస్తున్న వ్యక్తి అత్యంత దారుణంగా హత్య చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. పాఠశాల ప్రాంగణంలోనే అందరి కళ్లముందు జరిగిన ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిగత నేరం కాదు; సమాజంలో పెరుగుతున్న హింసాత్మక మనస్తత్వం, చట్టాల అమలులోని లోపాలు, మహిళల భద్రతపై ఇంకా మిగిలి ఉన్న సవాళ్లను మరోసారి వెలుగులోకి తెచ్చింది. ముఖ్యంగా బాధితురాలు గతంలోనే వేధింపులపై ఫిర్యాదు చేసినట్లు వెలుగులోకి రావడం, ముందస్తు హెచ్చరికలను సమర్థంగా అరికట్టడంలో వ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉండాలనే ప్రశ్నను లేవనెత్తుతోంది.

జాతీయ నేర గణాంకాల సంస్థ గణాంకాలు పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 2023లో మహిళలను బాధితులుగా కలిగిన నేరాలకు సంబంధించి దేశవ్యాప్తంగా 4.48 లక్షలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అంటే సగటున ప్రతి గంటకు దాదాపు 51 కేసులు పోలీసుల వద్ద నమోదు అవుతున్నాయి. నమోదైన నేరాల్లో భర్త లేదా బంధువుల వేధింపులు, అపహరణలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, స్టాకింగ్, దాడులు ప్రధానంగా ఉన్నాయి. ముఖ్యంగా స్టాకింగ్ కేసులు ప్రతి ఏడాది వేల సంఖ్యలో నమోదవుతున్నాయి. మహిళలను పదేపదే వెంటాడడం, బెదిరించడం, వేధించడం వంటి చర్యలను చిన్నపాటి నేరాలుగా పరిగణించే ధోరణి ఇంకా కొనసాగుతోంది. కానీ అనేక సందర్భాల్లో ఇలాంటి వేధింపులే తరువాత హత్యలు, యాసిడ్ దాడులు, లైంగిక నేరాలు వంటి అత్యంత ఘోరమైన నేరాలకు దారితీస్తున్నాయి. అందువల్ల స్టాకింగ్‌ను సాధారణ వేధింపుగా కాకుండా, ప్రాణాలకు ముప్పు కలిగించే ముందస్తు హెచ్చరికగా పరిగణించి, తొలి ఫిర్యాదు నమోదైన దశ నుంచే బాధితురాలికి రక్షణ కల్పించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

సమాజంలో హింస పెరగడానికి అనేక కారణాలు కలిసి పనిచేస్తున్నాయి. తిరస్కరణను అంగీకరించలేని మనస్తత్వం, మహిళలను స్వతంత్ర వ్యక్తులుగా గౌరవించకపోవడం, ప్రతీకార భావన, మద్యం, మాదకద్రవ్యాల ప్రభావం, కుటుంబాల్లో విలువల విద్య క్షీణించడం, సామాజిక మాధ్యమాల ద్వారా పెరుగుతున్న వేధింపులు, మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలు ఈ పరిస్థితికి దోహదపడుతున్నాయి. వీటికి తోడు చట్టం పట్ల భయం తగ్గిపోవడం కూడా ఆందోళన కలిగించే అంశం. నేరం చేసినా వెంటనే శిక్ష పడదనే భావన కొందరిలో నిర్భయత్వాన్ని పెంచుతోంది. భారతీయ న్యాయ సంహిత లో స్టాకింగ్, లైంగిక వేధింపులు, హత్య, హత్యాయత్నం, నేరపూరిత బెదిరింపులకు కఠిన శిక్షలున్నాయి. మహిళలపై జరిగే నేరాల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం అమలులోని బలహీనతలను సూచిస్తోంది. ఒక మహిళ స్టాకింగ్ లేదా వేధింపులపై ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసు వ్యవస్థ ప్రమాద అంచనా నిర్వహించడం, బాధితురాలికి రక్షణ కల్పించడం, నిందితుడిపై నిరంతర పర్యవేక్షణ, అవసరమైతే బెయిల్‌పై కఠిన షరతులు విధించడం వంటి చర్యలు తప్పనిసరి కావాలి. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మాత్రమే బాధ్యత ముగిసినట్లు భావించే ధోరణి మారాలి.

ఇటువంటి కేసుల విచారణకు ప్రత్యేక సమయపాలిత ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, ఆరు నెలల్లోగా విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించే విధానాన్ని అమలు చేయాలి. నేరం జరిగి సంవత్సరాల పాటు తీర్పు రాకపోతే బాధితులకు న్యాయం ఆలస్యమవడమే కాకుండా, నేరస్తుల్లో చట్టం పట్ల భయం తగ్గుతుంది. సాక్షుల రక్షణ, డిజిటల్ సాక్ష్యాల వేగవంతమైన విశ్లేషణ, న్యాయవ్యవస్థలో ఖాళీల భర్తీ కూడా అత్యవసరం.

మరో ముఖ్యమైన అంశం ప్రజాసేవకుల భద్రత. ఉపాధ్యాయులు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు సిబ్బంది ప్రజల సేవలో ఉంటారు. విధి నిర్వహణ సమయంలో వారిపై దాడి చేయడం ప్రజా వ్యవస్థపైనే దాడి చేసినట్లే. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకుల డిజిటల్ నమోదు, సీసీటీవీ పర్యవేక్షణ, అత్యవసర అలారం వ్యవస్థ, శిక్షణ పొందిన భద్రతా సిబ్బంది తప్పనిసరి చేయాలి. విధి నిర్వహణలో ఉన్న ప్రజాసేవకులపై దాడులను ప్రత్యేక నేరంగా పరిగణించి మరింత కఠిన శిక్షలు విధించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి.

హింసను కేవలం కఠిన చట్టాలతోనే పూర్తిగా అరికట్టలేం. కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి మహిళల పట్ల గౌరవం, భావోద్వేగ నియంత్రణ, చట్టాల పట్ల గౌరవం, డిజిటల్ బాధ్యత వంటి విలువలను చిన్ననాటి నుంచే పెంపొందించాలి. ఫరీదాబాద్ ఘటన ప్రతి ఫిర్యాదును సకాలంలో, ప్రతి హెచ్చరికను తీవ్రంగా, ప్రతి బాధితుడి భద్రతను అత్యున్నత ప్రాధాన్యంతో పరిగణించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. నేరం జరిగిన తర్వాత వేగంగా అరెస్టు చేయడం కంటే, నేరం జరగకుండా ముందే అడ్డుకునే వ్యవస్థను నిర్మించడమే నిజమైన సుశాసనం. అదే సమాజాన్ని మరింత సురక్షితంగా మార్చే మార్గం.






> సమాజంలో హింస పెరగడానికి అనేక కారణాలు కలిసి పనిచేస్తున్నాయి. తిరస్కరణను అంగీకరించలేని మనస్తత్వం, మహిళలను స్వతంత్ర వ్యక్తులుగా గౌరవించకపోవడం, ప్రతీకార భావన, మద్యం, మాదకద్రవ్యాల ప్రభావం, కుటుంబాల్లో విలువల విద్య క్షీణించడం, సామాజిక మాధ్యమాల ద్వారా పెరుగుతున్న వేధింపులు, మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలు ఈ పరిస్థితికి దోహదపడుతున్నాయి. వీటికి తోడు చట్టం పట్ల భయం తగ్గిపోవడం కూడా ఆందోళన కలిగించే అంశం. నేరం చేసినా వెంటనే శిక్ష పడదనే భావన కొందరిలో నిర్భయత్వాన్ని పెంచుతోంది.

> భారతీయ న్యాయ సంహిత లో స్టాకింగ్, లైంగిక వేధింపులు, హత్య, హత్యాయత్నం, నేరపూరిత బెదిరింపులకు కఠిన శిక్షలున్నాయి. మహిళలపై జరిగే నేరాల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం అమలులోని బలహీనతలను సూచిస్తోంది.



హెచ్.ప్రతాప్
77998 00773


# బతుకులు మారేనా?



ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య బాధ్యతలు మోస్తున్న స్వచ్ఛ కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేర్లు మార్చి అతి తక్కువ వేతనాలతో శ్రమను దోచుకోగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ కార్మికులకు గుర్తింపు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించడంలో విఫలమైంది. ఒకవైపు ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని ప్రకటిస్తూనే, మరోవైపు ఆ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన స్వచ్ఛ కార్మికులను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వాల ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా నిలుస్తోంది. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న సుమారు 1100 మంది స్వచ్ఛ కార్మికులు నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని 974 ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరుగుదొడ్ల శుభ్రత, తరగతి గదులు, కార్యాలయాలు, పాఠశాల ఆవరణ, ఆటస్థలాల పరిశుభ్రత, మొక్కల సంరక్షణ వంటి కీలక పనులను నిర్వహిస్తున్నప్పటికీ వారి శ్రమకు తగిన గుర్తింపు లేదు. గతంలో స్కావెంజర్ల పేరుతో అతి తక్కువ వేతనాలతో పనిచేయించిన కార్మికులను బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా తొలగించింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మళ్లీ సేవలను కొనసాగిస్తున్నప్పటికీ, శ్రమ దోపిడీ మాత్రం కొనసాగుతూనే ఉందని కార్మికులు ఆరోపిస్తున్నారు. పేరు మారినా విధానం మారలేదని వారు అంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు నిర్ణయించినా, జిల్లాలో ఎక్కువ పాఠశాలల్లో ఇద్దరు కార్మికులు పనిచేయడంతో ఒక్కొక్కరి చేతికి నెలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు మాత్రమే మిగులుతోంది. పెరుగుతున్న నిత్యావసర ధరల నేపథ్యంలో ఈ మొత్తంతో కుటుంబాలను పోషించడం అసాధ్యంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. కొన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య సామగ్రి కొనుగోలు పేరుతో వారి వేతనాల్లోనే కోతలు విధించడం మరో దోపిడీగా మారింది.గత నాలుగు నెలలుగా సుమారు రూ.51.81 లక్షల వేతనాలు బకాయిగా ఉండగా, జూలై నెలతో బకాయిలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడింది. ఇతర జిల్లాల్లో బకాయిలు విడుదల చేసినప్పటికీ సిద్దిపేట జిల్లాలో మాత్రం అధికారులు జాప్యం చేయడంపై కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ మళ్లీ.!

జీవితం మళ్లీ మళ్ళీ రాదు
ఉన్నప్పుడే ఆసాంతం జీవించు!
ప్రియ నేస్తాలు మళ్లీ మళ్ళీ దొరకరు
అందినపుడే ఆస్వాదించు!
ప్రేమించే హృదయం రోజూ దొరకదు
దొరికినప్పుడే గట్టిగా ఆలింగనం చేసుకో
వయస్సు మళ్ళీ మళ్లీ తిరిగి రాదు
ఉన్నపుడే అన్నింటినీ అందిపుచ్చుకో!
గడిచిన క్షణం మళ్లీ మళ్లీ రానే రాదు
వర్తమానాన్ని సద్వినియోగం చేసుకో!
పెదవి జీరిన మాట వెనక్కి రాదు
పెదవి దాటక ముందే అదుపు చేసుకో!




మధుసూదన్ రెడ్డి
9949700037

# చేనేతకు చేయూత అవసరం

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృతిక కళలలో ముఖ్యమైనదై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత కళ దేశానికి గర్వకారణం. జాతీయ చేనేత దినోత్సవం ఆగష్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్సవంను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్రమాద వెంకన్న నేత చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతో పాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. అలా విదేశి వస్తు బహిష్కరణలో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా చేయాలని నిర్ణయించారు. భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది, ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారతదేశంలో అతి ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కి ఎగుమతి అయిన ఆధారా లున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం 'హంస' డిజైన్లతో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టు కైరో నగరంలో లభ్యమయాయి.కాలక్రమేణా బ్రిటిష్ పాలనలో, ఆ తరువాత పారిశ్రామికీకరణలో ఈ రంగం భారీగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం మనకు కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, మొత్తంగా నేత పనిలో నిమగ్నమై ఉంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది, వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు, దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20% పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలలో 90% పైగా భారత దేశంలో నేయబడతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు.2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతుంది. 2008, ఆగస్టు 7న హైదరాబాదు లోని రవీంద్రభారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రారంభించారు.



చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా చేనేత కుటుంబాలకి గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం – దారం, నూలు, చెట్ల పూల రంగులు; కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సిరావడం; ముడి సరుకు ధరలు పెరుగుదల– కాటన్/నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం; ఎరువులు పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడం; ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావసరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో ఉండవు. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు 'రిస్క్' లేకుండా వ్యాపారం చేయాలనుకోవడం కారణం. మార్కెట్ల వ్యవస్థ సదుపాయాలు లేకపోవడం. చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు 'పేటెంట్' లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యం వల్ల, అవినీతి వల్ల నష్టాల పాలయాయి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, చేనేత డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అయిపోతున్నాయి. తెలంగాణలో చేనేత రంగంలోని 40 వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమల వుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలా పూర్, ఆర్మూర్, వెల్టూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు అయ్యాయి. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు. లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. లాక్ డౌన్ వల్ల బట్టల వ్యాపారం పూర్తిగా ఆగిపోయింది. దీని ప్రభావం నేత కార్మికులపై తీవ్రంగా ఉంది.ప్రస్తుతం నేత కార్మికులుగా... ఒకరు చేతితో మగ్గంపై నేతనేసే వారు, చేనేత కార్మికులు. రెండోవారు, కరెంటు మెషీన్ల మీద నేతనేసేవారు మరనేత కార్మికులు. లాక్ డౌన్ ఇప్పుడు ఇద్దర్నీ ఇబ్బంది పెడుతోంది. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతో పాటు, ప్రతి భారతీయుడు, తాము కొనే వస్త్రాలలో, దుప్పట్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15-20% చేనేత తయారీలు వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించగలుగుతాయి.



సంగనబట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం



## మోడీ ప్రభుత్వ ఒంటెద్దు పోకడ

- ఎలాంటి చర్చలు లేకుండానే బిల్లుల ఆమోదం
- ప్రతిపక్షాలను బేఖాతరు చేస్తున్న వైనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్) :**



వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో మోడీ ప్రభుత్వం ఒంటెద్దు పోకడను ప్రదర్శిస్తోంది. ఉభయ సభల్లో ప్రవేశపెట్టే బిల్లులపై ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదం పొందుతున్నాయి. గత జూలై 20న జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీస్ ల లాఠీచార్జీను, వారి డిమాండ్లకు సంబంధించిన విషయంలో ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలుపుతున్నప్పటికీ, ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్రం మొండిగా వ్యవహరిస్తోంది. అదే విధంగా అయోధ్య రామ్ మందిర్ విరాళాల చోరీ సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, సభలో చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆందోళనలను మోడీ ప్రభుత్వం బేఖాతరు చేస్తోంది. సభలో పలు బిల్లులపై సమగ్ర చర్చలు జరగకుండానే ఆమోదం పొందుతున్నాయి. తాజాగా పన్నులు ఇతర చట్టాల (సవరణ) బిల్లు2026'ను లోక్‌సభ గురువారం ఆమోదించింది.

'పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ చట్టం2007, 'ఆదాయపు పన్ను చట్టం 2025, 'ఆర్థిక చట్టం2026'లలో సవరణలు చేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టగా, ఎటువంటి చర్చ లేకుండానే వాయిస్ ఓటు ద్వారా ఆమోదం పొందింది. పలు రోజుల క్రితం యాంటీ పేపర్ యాక్ట్ పై కూడా ప్రతిపక్షాలు పలు సందేహాలు లేవనెత్తాయి. కానీ మోడీ ప్రభుత్వం హడవిడీగా సదురు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించింది.

## రాహుల్ గాంధీ కార్యక్రమాన్ని అడ్డుకున్న యూపీ సర్కార్

- అనుమతిని రద్దు చేసిన కేపీ ట్రస్టు
- నేనంటే ఎందుకంత భయంః రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్):**



కాంగ్రెస్ నేత,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రయాగ్‌రాజ్‌లో శనివారం నిర్వహించనున్న'విద్యార్థుల గళం' (ఛాత్రోన్ కీ గూంజ్) కార్యక్రమాన్ని యోగి ప్రభుత్వం అడ్డుకుంది. ఆ కార్యక్రమానికి గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తున్నట్లు కాయస్థ పాఠశాల (కె.పి) ట్రస్ట్ పేర్కొంది. ఈ విషయాన్ని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లోని కె.పి. గ్రౌండ్‌లో జరగాల్సిన ఈ కార్యక్రమంలో పరీక్షా పత్రాల లీకేజీలు,విద్యార్థుల సమస్యలపై రాహుల్ గాంధీ విద్యార్థులతో చర్చించాల్సి ఉంది.

అయితే వేదిక వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో కార్యక్రమాన్ని నిర్వహించడం సాధ్యం కాదని ట్రస్ట్ ప్రకటించింది. కె.పి.కాలేజీ మైదానాన్ని క్రీడలు,విద్యా సంబంధిత కార్యక్రమాలకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించరాదని అలహాబాద్ హైకోర్టు గత ఏడాది ఆగస్టు 14న ఆదేశించిందని ట్రస్ట్ తాత్కాలిక అధ్యక్షుడు జితేంద్ర నాథ్ చౌదరి తెలిపారు.వర్షం కారణంగా మైదానం పూర్తిగా నీటితో నిండిపోయిందని,బహిరంగ సభ నిర్వహించడం సురక్షితం కాదన్నారు.కాంగ్రెస్‌కు ఇచ్చిన అనుమతి కూడా జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదానికి లోబడి ఉందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రియాంక గాంధీ కూడా స్పందించారు. "ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ కూడా ఈ నిర్ణయాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని అన్నారు.

# అమెరికా పని ఖతం

- అడుగంటిపోతున్న ఆయుధ నిల్వలు
- ఆందోళనకరంగా థాడ్, పేట్రియాట్ నిల్వలు
- ట్రంప్ దూకుడుకు బ్రేక్
- తొలి దశలోనే భారీగా వినియోగం
- ట్రంప్ ప్రభుత్వంపై డెమొక్రాట్ల ఆగ్రహం

**వాషింగ్టన్, ఆగస్టు 06 :**



ఏ దేశానికైనా యుద్ధ సమయంలో ఆయుధ నిల్వలు ఎంత కీలకమో క్షిపణి రక్షణ వ్యవస్థలు కూడా అంతే కీలకం. ఎందుకంటే శత్రువులు ప్రయోగించే క్షిపణులు, డ్రోన్లను మధ్యలోనే అడ్డుకొని నేలకూల్చేవి ఈ వ్యవస్థలే. అయితే అమెరికాలో ఇప్పుడు ఈ రెండూ అడుగంటి పోతున్నాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను అడ్డుకునే క్రమంలో అమెరికా సేనలు తమ వద్ద ఉన్న రక్షణ వ్యవస్థలలో సుమారు 80 శాతం వరకూ ఖర్చు చేశాయి. అదే సమయంలో పెంటగాన్ వద్ద ఉన్న ఆయుధ నిల్వలు కూడా ప్రమాదకర స్థాయిలో క్షీణించిపోతున్నాయి. యుద్ధానికి ముందు అమెరికా సైన్యం వద్ద ఉన్న థాడ్ వ్యవస్థల నిల్వలలో ప్రస్తుతం ఐదింట నాలుగు వంతులు ఖాళీ అయ్యాయి. పేట్రియాట్ వ్యవస్థల నిల్వలలో కూడా సగం ఖర్చయ్యాయి. థాడ్ నిల్వలు అడుగంటుతున్న విషయాన్ని అమెరికా ఇప్పటి వరకూ బయటపెట్టలేదు. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ అంచనా ప్రకారం ఇరాన్‌పై యుద్ధానికి దిగకముందు అమెరికా వద్ద సుమారు 2,200 పేట్రియాట్ వ్యవస్థలు, 452 థాడ్ వ్యవస్థలు ఉండేవి. ఇప్పుడు ఆ నిల్వలు క్షీణించిపోవడంతో గల్ఫ్‌లోని అమెరికా మిత్రదేశాలలో ఆందోళన మొదలైంది. గగనతల రక్షణ వ్యవస్థలు తగినంత సంఖ్యలో లేకుంటే ఇరాన్ ప్రతీకార దాడులను తిప్పికొట్టడం చాలా కష్టమవుతుందని అవి భయపడుతున్నాయి. ఎందుకంటే గల్ఫ్ దేశాలలో చాలా వరకూ ఈ అమెరికా వ్యవస్థలపైనే ఆధారపడి ఉన్నాయి.

ఇరాన్‌పై భారీ స్థాయిలో పోరు జరపాలన్న ట్రంప్ నిర్ణయానికి ఆయన సలహాదారులు బ్రేక్ వేస్తున్నారు. కీలక ఆయుధ వ్యవస్థల కొరతే దీనికి ప్రధాన కారణం. యుద్ధ సమయంలో అమెరికా సేనలు తమ వద్ద ఉన్న అత్యంత కచ్చితత్వంతో కూడిన ఆయుధాలను...ముఖ్యంగా ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వాటిని దాదాపుగా పూర్తిగా వాడేసింది. దూర ప్రాంతాలలోని లక్ష్యాలను తాకే క్షిపణులు ప్రస్తుతం అమెరికా వద్ద చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఓ నివేదికలో తెలిపింది. పెంటగాన్ నివేదికలు, గల్ఫ్ మిత్రుల సూచనలు పరిశీలించిన తర్వాతే ఇరాన్‌పై దాడులను నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారని స్పష్టమవుతోంది. అయితే అమెరికా నేతలు, అధికారులు మాత్రం పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తమ వద్ద అవసరానికి మించి ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నాయని బీరాలు పలుకుతున్నారు.

రక్షణ వ్యవస్థల కొరత నేపథ్యంలో శత్రువు ప్రయోగించే క్షిపణులు, డ్రోన్లు భారీ సంఖ్యలో లక్ష్యాలను ఛేదించడం ప్రారంభిస్తే సంప్రదాయ దాడులు వికటించే ప్రమాదం ఉన్నదని పలువురు నిపుణులు హెచ్చరించారు. యుద్ధంలో దాదాపుగా సగం ఆయుధాలను వినియోగించడంతో తోమహాక్ క్షిపణుల నిల్వలు కూడా తరిగిపోయాయి. యుద్ధం ప్రారంభ సమయంలోనే అమెరికా తన వద్ద తోమహాక్ నిల్వలలో 30 శాతం వరకూ వినియోగించింది. ముఖ్యంగా ఆ సమయంలో కచ్చితమైన దూర శ్రేణి దాడుల కోసం, ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు డ్రోన్ల నుంచి రక్షణ కోసం అమెరికా సేనలు వేలాది క్షిపణులను, వ్యవస్థలను ఉపయోగించాయి. యుద్ధానికి ముందున్న స్థాయికి థాడ్ నిల్వలను చేర్చాలంటే మూడు నాలుగు సంవత్సరాల సమయం పడుతుందని నిపుణుల అంచనా. థాడ్ రాకెట్ మోటార్, పేట్రియాట్ ఉత్పత్తి కోసం అమెరికా ఈ వారంలోనే రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటికీ అవి కార్యరూపం దాల్చడానికి ఎంత సమయం పడుతుందో చెప్పడం కష్టం.

2029 జనవరి వరకూ వాషింగ్టన్ డీసీలో నేషనల్ గార్డుల మోహరింపునకు సుమారు 1.4 బిలియన్ డాలర్లు ఖర్చవుతాయని రక్షణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు కాంగ్రెస్‌కు ఓ నివేదిక అందజేసింది. 2027 - 29 ఆర్థిక సంవత్సరాలలో రాజధానిలో సగటున రెండున్నర వేల మంది గార్డులు ఉంటారన్న అంచనా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. మాసాచూసెట్స్‌కు చెందిన డెమొక్రటిక్ సెనెటర్ ఎలిజబెత్ వారెన్ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఈ అంచనాను విడుదల చేశారు. కాగా నేషనల్ గార్డుల మోహరింపుపై స్థానిక అధికారుల నుంచి విమర్శలు వస్తున్నాయి. నగర స్వతంత్ర ప్రతిపత్తిని ఈ చర్య దెబ్బతీస్తుందని, ప్రజల సొమ్ముతో రాజధాని వీధులను సైన్యంతో నింపుతుందని వారు ఆరోపించారు. 'అమెరికా కుటుంబాలు ఆకాశాన్ని తాకుతున్న ధరలతో ఇబ్బంది పడుతుంటే దేశాధ్యక్షుడు ట్రంప్ మాత్రం వాషింగ్టన్ వీధులలో 1.4 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టి దళాలను మోహరించాలని చూస్తున్నారు' అని వారెన్ మండిపడ్డారు. నేషనల్ గార్డులు కీలుబొమ్మలు కారని, పన్ను చెల్లింపుదారుల సొమ్ము ట్రంప్ రాజకీయ పోరాటాలకు గల్లా పెట్టె కాకూడదని చెప్పారు. నేషనల్ గార్డులు అమెరికాలో రిజర్వ్ పోలీసు దళాలు. అవసరమైనప్పుడు వారిని రంగంలోకి దింపుతారు. జాతీయ విపత్తుల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజలలో అశాంతి చెలరేగినప్పుడు గార్డులను వినియోగిస్తారు. విదేశాలలో సైనిక చర్యలకు కూడా వారిని వాడుకుంటారు.



## అమిత్ షా సభకు రావాల్సిందే

- పార్లమెంటులో ప్రతిపక్షాల డిమాండ్
- కేంద్ర హోం మంత్రిపై ఖర్గే ఫైర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్)ః**

నీట్ పేపర్ లీక్ ను వ్యతిరేకిస్తూ గత నెల జూలై 20న జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. శాంతియుతంగా సాగుతున్న పార్లమెంట్ మార్చ్ పై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ ఘటనలో అనేక మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ అంశంపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈనేపథ్యంలో రాజ్యసభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ మల్లిఖార్జున ఖర్గే అమిత్ షా పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.. ఆ సంఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉభయ సభల్లో మాట్లాడాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరగాలని ప్రతిపక్షాలు కూడా కోరుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం అసలు సమస్యలపై చర్చ పెట్టకుండా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు.ఈ విషయంపై హోం మంత్రి సభకు వచ్చి ప్రకటన చేసేలా చూడాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజును కోరారను అని ఖర్గే తెలియజేశారు. "ఇది ఒక సాధారణ అభ్యర్థన, పైగా ఇది పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. వారు ఎందుకు సభకు హాజరుకావడం లేదో తెలియదు. ఈ ఘటనపై హోం మంత్రి సభకు వచ్చి మాట్లాడాలని రాజ్యసభ చైర్మన్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రికి సూచించారు. ఈ సమస్యను పరిష్కరించే అధికారం ఒక్క రిజిజుకు మాత్రమే లేదు; ఆయన కేవలం విషయాన్ని తెలియజేస్తారు, ఆ తర్వాత ఆ వ్యవహారం సద్దుమణిగిపోతుంది." అని ఖర్గే విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.

### తెహల్కా మాజీ ఎడిటర్ కు

## కోర్టులో ఎదురుదెబ్బ

- లైంగికదాడి కేసులో దోషిగా నిర్ధారించిన బాంబే హైకోర్టు

**ముంబయి, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్)ః**



'తెహల్కా' పత్రిక మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్ కు బాంబే హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి సంచలనాత్మక లైంగికదాడి కేసులో ఆయనను విచారణ కోర్టు నిర్దోషిగా ప్రకటిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను బాంబే హైకోర్టు రద్దు చేసింది. ఈ కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారిస్తూ ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. 2013 నవంబరులో గోవాలో జరిగిన 'థింక్‌ఫెస్ట్' ఈవెంట్ సమయంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని ఆయన వద్ద పనిచేసిన ఒక మహిళా జర్నలిస్ట్ ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారించిన గోవాలోని మాపుసా సెషన్స్ కోర్టు 2021లో తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పునిచ్చింది. అయితే, ఈ 'అక్విట్టల్' తీర్పును సవాలు చేస్తూ గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో అప్పీలు చేసింది.

గోవా ప్రభుత్వం తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, తేజ్‌పాల్ తరపున సీనియర్ అడ్వకేట్ ఆబాద్ పోండా సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఘటన తర్వాత బాధితురాలి ప్రవర్తనను విచారణ కోర్టు తప్పుగా అంచనా వేసిందని, ఆధారాలను సరిగ్గా పరిగణనలోకి తీసుకోలేదని ప్రభుత్వం వాదించింది. ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్‌సాండేకర్‌లతో కూడిన డివిజన్ బెంచ్.. విచారణ కోర్టు నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఐపీసీలోని రేప్ నిబంధనల ప్రకారం తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా ఖరారు చేసింది. ఆ సమయంలో కోర్టు హాలులోనే వున్న తేజ్ పాల్ తన వయసును (ప్రస్తుతం 62 సంవత్సరాలు) దృష్టిలో పెట్టుకుని కనికరం చూపాలని వేడుకున్నారు.

## బంగ్లా మాజీ క్రికెటర్ షకీబ్ దాడి

- పెట్రోల్ బాంబుతో ఎటాక్
- దర్యాప్తు ప్రారంభించిన అధికారులు

**ఢాకా, ఆగస్టు 06ః**



బంగ్లాదేశ్ మాజీ క్రికెట్ కెప్టెన్, మాజీ అవామీ లీగ్ ఎంపీ షకీబ్ అల్ హసన్ ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి చేశారు. మగురా పట్టణంలోని కేశబ్‌మోర్ ప్రాంతంలో ఉన్న ఆయన ఇంటిపై బుధవారం రాత్రి సుమారు 8.45 గంటలకు గుర్తుతెలియని దుండగులు దాడి చేశారు. దుండగులు ఇంటిని ధ్వంసం చేయడంతో పాటు పెట్రోల్ బాంబులు విసిరారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నిర్వహించిన వర్చువల్ విలేకరుల సమావేశానికి షకీబ్ అల్ హసన్ హాజరైన కొద్దిసేపటికే ఈ దాడి జరిగినట్లు అవామీ లీగ్ పేర్కొంది. న్యూఢిల్లీలోని ఫారిన్ కరస్పాండెంట్స్ క్లబ్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో షకీబ్‌తో పాటు హసీనా కుమారుడు సజీబ్ వాసెద్ జాయ్, మాజీ విద్యాశాఖ మంత్రి మొహిబుల్ హసన్ చౌదరి కూడా పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్నందుకు ప్రతీకారంగానే షకీబ్ ఇంటిపై దాడి జరిగిందని అవామీ లీగ్ ఆరోపించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో తమ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న హింసకు ఈ ఘటన మరో ఉదాహరణ అని పార్టీ పేర్కొంది. వర్చువల్ సమావేశంలో షేక్ హసీనా డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను పునరుద్ధరించేందుకు తిరిగి వస్తానని ఆమె తెలిపారు. షకీబ్ అల్ హసన్ గతంలో బంగ్లాదేశ్ జాతీయ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పాటు అవామీ లీగ్ తరఫున ఎంపీగా పనిచేశారు. తాజా దాడిపై భద్రతా సంస్థలు దర్యాప్తు కొనసాగిస్తున్నాయి.

## ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు



- కుప్పకూలిన పురాతన భవనం
- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మరణం

**లక్నో, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్):**

ఉత్తరప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఘోర విషాదం చోటుచేసుకుంది. ప్రతాప్‌గఢ్ జిల్లాలో సుమారు వందేళ్ల నాటి పురాతన భవనం కుప్పకూలిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో నాలుగు నెలల పసికందు కూడా ఉండటం అందరినీ కలచివేస్తోంది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జరిగింది. ప్రతాప్‌గఢ్ జిల్లాలోని మహౌలీ వార్డులో ఓ కుటుంబం నివసిస్తున్న పురాతన ఇల్లు భారీ వర్షానికి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు శిథిలాల కింద చిక్కుకుపోయారు.

ఈ దుర్ఘటనలో ఇంటి యజమాని ప్రమోద్ శ్రీవాస్తవ (60), ఆయన భార్య రీటా (55), కుమారుడు నితిన్ (25), కోడలు మాధురి (23)తో పాటు వారి ఇద్దరు పిల్లలు మాధవ్ (2), అద్విక్ (4 నెలలు) అక్కడికక్కడే మరణించారు. మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, అతడిని ఆసుపత్రికి తరలించారు.

## బయటపడ్డ డేటా కేంద్రాల బలహీనతలు

- ఇరాన్ వ్యూహంతో బహిర్గతం
- వాటినే లక్ష్యాలుగా చేసుకున్నామని వెల్లడి

**టెహ్రాన్, ఆగస్టు 06 :**



యుద్ధ సమయంలో ఇరాన్ అనుసరించిన వ్యూహం ఏఐ డేటా కేంద్రాల బలహీనతలను బయటపెట్టింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన సాంకేతికతకు ఊతమిచ్చే డేటా సెంటర్లు యుద్ధంలో లక్ష్యాలుగా మారుతున్నాయి. ఇరాన్ తన పొరుగు దేశాలలోని అనేక డేటా కేంద్రాలపై దాడులు చేయగా అమెరికా సేనలు టెహ్రాన్ డేటా సెంటర్‌పై దాడి చేశాయి. సైబర్ దాడులకు డేటా సెంటర్లు లక్ష్యాలుగా మారడం తెలిసిందే. కానీ భౌతిక దాడులు మాత్రం ఈ ఏడాదిలోనే జరుగుతున్నాయి. ఇరాన్, అమెరికా సేనలు గల్ఫ్‌లోని కనీసం ఐదు డేటా కేంద్రాలపై దాడులు జరిపాయి. గత నెల చివరలో బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌పై ఇరాన్ రెండోసారి క్షిపణి దాడి చేసిన విషయం తెలిసిందే. డేటా సెంటర్లను సైనిక లక్ష్యాలుగా పరిగణిస్తున్నామని యుద్ధ ప్రారంభ సమయంలోనే ఇరాన్ ప్రకటించింది. ఐఆర్‌జీసీ, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, పలాంటిర్ సంస్థలకు చెందిన సైట్లతో పాటు తాము దాడి చేయాలని అనుకున్న 29 ప్రాంతీయ టెక్ లక్ష్యాలను జాబితాను బహిర్గతం చేసింది. ఇరాన్ దాడికి గురైన అమెజాన్ సంస్థకు అనేక అమెరికా ప్రభుత్వ కాంట్రాక్టులు ఉన్నాయి. మధ్యప్రాచ్యంలోని డేటా సెంటర్లు అమెరికా సేనలకు, ఏఐ పరిశ్రమలకు మాత్రమే కాకుండా అమెరికా, చైనాలతో పాటు గల్ఫ్ ప్రాంతానికి కూడా ముఖ్యమైనవే. సౌదీ అరేబియా తన సార్వభౌమ సంపద నిధిలో గణనీయమైన భాగాన్ని ఏఐకి కేటాయించింది. యూఏఈ 'స్టార్‌గేట్' అనే ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకుంది. బహ్రెయిన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈలు అమెరికాతో పెట్టుబడులకు సంబంధించిన హామీలు ఇచ్చాయి.

### ట్రంప్‌నకు తప్పిన ముప్పు

**వాషింగ్టన్, ఆగస్టు 06ః**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెలికాప్టర్ ప్రయాణికుల విమానానికి అతిసమీపంగా వెళ్లగా, ముప్పు తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వాషింగ్టన్



గగనతలంలో డొనాల్డ్ ట్రంప్‌ను తీసుకువెళ్తున్న సైనిక హెలికాప్టర్ మెరైన్ వన్ ఓ ప్రయాణికుల విమానానికి అతిసమీపంగా వచ్చిందా, లేదా అనే దానిపై అమెరికా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అధ్యక్షుడికి ఎటువంటి ప్రమాదం లేదని వైట్ హౌస్ స్పష్టంచేసింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో సమాచార మార్పిడి సరిగ్గా జరగకపోవడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు.

## ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు



- 17 మంది మరణం
- 44 మందికి గాయాలు

**కీవ్, ఆగస్టు 06 :**

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై మంగళవారం రాత్రి రష్యా సేనలు పెద్ద ఎత్తున క్షిపణి, డ్రోన్ దాడులు జరిపాయి. ఈ దాడులలో కనీసం 17 మంది మరణించగా 44 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు బుధవారం తెలిపారు. ఉక్రెయిన్ రాజధానిపై ఈ ఏడాది జరిగిన భీకర దాడులలో ఇది కూడా ఒకటి. ఈ దాడిలో పాతికకు పైగా బాలిస్టిక్, నౌకా విధ్వంసక క్షిపణులను, వందకు పైగా డ్రోన్లను రష్యా ప్రయోగించింది. రష్యా నుంచి దూసుకొచ్చిన బాలిస్టిక్ క్షిపణులలో దేనినీ అడ్డుకోలేకపోయామని, గగనతల రక్షణ వ్యవస్థల కొరతే దీనికి కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చెప్పారు. ఈ వ్యవస్థలు అందుబాటులో ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. భాగస్వామ్య దేశాల నుంచి బాలిస్టిక్ నిరోధక వ్యవస్థల సరఫరాలో జరుగుతున్న జాప్యం కారణంగానే మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నదని, విధ్వంసం కూడా భారీగానే జరుగుతోందని వివరించారు.మంగళవారం అర్ధరాత్రి తర్వాత మొదలైన దాడులలో కీవ్, దాని పరిసర ప్రాంతాలలో అనేక జనావాస భవనాలు, ఒక రైల్వే స్టేషన్, పలు గిడ్డంగులు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అత్యవసర సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ దాడులలో ఉక్రెయిన్ వైమానిక దళం 24 బాలిస్టిక్ క్షిపణులు, నాలుగు నౌకా విధ్వంసక క్షిపణులు, 115 డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు 98 డ్రోన్లను అడ్డుకున్నాయి. అయితే బాలిస్టిక్ క్షిపణులను నిరోధించలేకపోయాయి. తమ దళాలు లాజిస్టిక్ హబ్‌లు, సరఫరా కేంద్రాలు, ఆయుధ నిల్వ స్థావరాలు, డ్రోన్ తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిందని రష్యా రక్షణ శాఖ తెలియజేసింది. నల్ల సముద్రం ఓడరేవు నగరమైన ఒడెసా సమీపంలో మూడు సరకు రవాణా నౌకలపై కూడా దాడి చేశామని చెప్పింది. శిథిలాల కింద కొంతమంది చిక్కుబడి ఉండవచ్చునని సహాయ సిబ్బంది అనుమానిస్తున్నారు.

### యూపీలో బీఎస్పీ ఎమ్మెల్యే మృతి



లక్నో, ఆగస్టు 06 (ఎ.ఎం.ఎస్)ః ఉత్తరప్రదేశ్‌లోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎమ్మెల్యే ఉమాశంకర్ సింగ్ బుధవారం రాత్రి ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో బ్రెయిన్ ట్యూమర్‌తో చికిత్స పొందుతూ మరణించారు. రస్డా నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, యూపీ అసెంబ్లీలో బీఎస్పీకి ఏకైక ప్రతినిధి. ఆయన మృతి పట్ల సీఎం యోగి ఆదిత్యనాథ్,

బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి తీవ్ర సంతాపం తెలిపారు. ఉమాశంకర్ సింగ్ తన రాజకీయ జీవితాన్ని స్టూడెంట్ లీడర్‌గా ప్రారంభించారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఆచార్య జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం!

**– జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి**

**హనుమకొండ, ఆగస్టు 06 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకం అని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదారని, ప్రొఫెసర్ జయశంకర్ అధికారికంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఉద్యమాల వెనుక మేధావుల పాత్ర ప్రధానంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఎన్నో ఉద్యమాలలో ఉపాధ్యాయులు పాత్ర, సైద్ధాంతిక మార్గదర్శకం ద్వారా విజయవంతం అయ్యాయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయిన తర్వాత తెలంగాణ ప్రాంత వెనుకబాటు తనాన్ని 1952లోనే గుర్తించి 1969 లో వచ్చిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆచార్య జయశంకర్ క్రియాశీలక



పాత్రను పోషించారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి శ్వాసగా నిలిచి, తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు మనకెంతో స్ఫూర్తిదాయకమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ఉద్యోగులు మరింత కష్టపడి పనిచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయం, తదితర అంశాల్లో మిగతా రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు చేయూతనందిస్తూ ఆచార్య జయశంకర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు ముఖ్యపాత్ర వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను సమీక్షించిన కలెక్టర్

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 6.**



వరంగల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ తదితర పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు ఎక్కడా జాప్యం కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో ఆసుపత్రిని సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తయిన అనంతరం వరంగల్ జిల్లాతో పాటు పరిసర జిల్లాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, క్లిష్ట వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆనందం, ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో రాజా రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఇంజనీర్ శరవణ్, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఈఈ దేవిక చౌహాన్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలి – కలెక్టర్

**సూర్యాపేట, ఆగస్టు 6: వుదయం ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి ఉత్సవాలను గురువారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు."ప్రజలను ఏక తాటిపైకి తెచ్చారు"ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నీళ్లు, నిధులు, నియామకాలు మనకే కావాలని" నినదించి ప్రజలను, నాయకులను ఏకతాటి పైకి తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.నిజాం పాలన అనంతరం అన్యాయాలను ఎదిరించేందుకు పోరాటాల ద్వారా, సాహిత్యం ద్వారా ప్రజలకు వారి హక్కుల గురించి చైతన్యం కల్పించారని తెలిపారు. "మన ప్రాంత వారికే ఉద్యోగాలు రావాలని, నిధులు నీళ్లు నియామకాలు తెలంగాణ వారికే దక్కాలని" జయశంకర్ పోరాడారని గుర్తు చేశారు.సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా దిశా నిర్దేశం చేసిన మహనీయుని ఆలోచనలను ప్రతి ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ శాఖల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. "మనం ఎక్కడి నుండి వచ్చామో మర్చిపోకూడదు. సూర్యా పేట జిల్లాను దేశంలోనే ముందంజలో ఉంచాలి" అని అన్నారు."తెలంగాణ వనరులు తెలంగాణ వారికే"అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ మాట్లాడుతూ మలి తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పోషించిన పాత్రను కొనియాడారు."తెలంగాణ ప్రాంత వనరులు, పొలాలు తెలంగాణ ప్రజలకే దక్కాలని" ప్రజలందరిని ఏకం చేశారన్నారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రేమ్రాజ్, సిపిఓ కిషన్, డిఎంహెచ్వో డా. వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డి డబ్ల్యూ నరసింహారావు, డిటిఓ రవికుమార్, ఇంచార్జ్ పరిపాలన అధికారి శ్రీలత తో పాటు పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**– జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి) :**

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ ఓ రవికుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషిల్ వంశీ, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్లు మహేష్ బాబు మంజుల, శివకుమార్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు– కలెక్టర్



**మహబూబాబాద్, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి) :**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రత్యేక సిద్ధాంతకర్తగా మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, భావజాలం నేటి యువతరానికి, రాబోయే తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, విజయ్ చంద్ర, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ రెడ్డి, మరియన్నా, జ్యోతి, విజయ నిర్మల, విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ మరియు బిసి సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ప్రారంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా.06/08/2026.**



యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ప్రారంభం యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ, సంప్రదా య సంస్కృతి, కళలను పరిరక్షించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత సామాజిక సేవతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాలే స్వాతి, దేవరంగుల కవిత, అనిత, శ్రీలత, SC Cell నాయకులు, దర్గాయి హరిప్రసాద్, నాగారం శంకర్, కాకునూరి మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏడుమేకల మహేష్ యాదవ్, బట్టు సందీప్,సుర్వంగా చందు,శివ, సన్నీ, దుర్గ, కార్తీక్,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళల భద్రత, సాధికారతకు సమన్వయంతో పనిచేయాలి:

**మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి**

**జనగామ, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి) :**



జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. గురువారం జనగామ సమీకృత కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, గృహ హింస, లైంగిక దాఖలాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళలకు చట్టపరమైన రక్షణ, కౌన్సెలింగ్, వైద్య సేవలు, పునరావాసం ఒకే వేదికపై అందేలా చూడాలి. ఫిర్యాదులను వేగంగా, సున్నితంగా పరిష్కరించాలి.అవగాహన సదస్సులు: షీ టీమ్స్, భరోసా, సఖి కేంద్రం, జిల్లా న్యాయ సేవల సంస్థల సేవలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలి.
గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై పోలీసులు నిరంతర తనిఖీలు చేసి, చట్టవిరుద్ధ పనులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.అనంతరం బాధితుల నుంచి వినతులు స్వీకరించిన ఛైర్‌పర్సన్, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, డీడబ్ల్యూఓ బెన్షాలోమ్, మహిళా కమిషన్ సభ్యులు కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ్ రెడ్డి, కార్యదర్శి బి. పద్మజా రమణ, పోలీస్, షీ టీమ్స్, భరోసా, సఖి కేంద్రాల అధికారులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 06(వుదయం జిల్లా ప్రతినిధి)**



కెజిబివి పాఠశాల ప్రహరి నిర్మాణానికి ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేస్తే ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడంపై టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ప్రహరి గోడ నిర్మాణ పనులు చేపట్టకపోవడపై డిఈ రామకృష్ణతో ఫోన్ ద్వారా మాట్లాడి, వారం రోజుల్లోగా పనులను ప్రారంభించాలని ఆదేశించారు. కూరగాయల నిల్వ విధానాన్ని, భోజనశాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహారం నాణ్యత, అల్పాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో 10వ తరగతి విద్యార్థుల తరగతి గదిని సందర్శించి ఎలా ఉన్నారు. ఎలా చదువుతున్నారు అని విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకున్నారు. చదువులో పురోగతి, భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. నల్గొండలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అంజలిను అభినందించారు. చదువుతో పాటు క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి క్రీడల్లోను రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్, పాఠశాల ఎస్వో ఈశ్వరి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నాం...

**ఖమ్మం వుదయం బ్యూరో కూసుమంచి, ఆగస్టు 06:**




రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియ్యాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురికావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేవాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబసభ్యులే వినియోగిస్తున్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైది రెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నవజాత శిశువుకు కంటి పరీక్షలు తప్పనిసరి

**ప్రారంభ దశలోనే కంటి లోపాలను గుర్తించి చికిత్స అందించాలి:**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి )నవజాత శిశువుల్లో పుట్టుకతో వచ్చే కంటి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో జన్మించే ప్రతి నవజాత శిశువుకు జననం అనంతరం కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎన్–బ్లైస్ కింద నిర్వహించిన యూనివర్సల్ న్యూబోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ – ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువుల్లో కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించడం ద్వారా వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రతి శిశువుకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఆర్క్ లైట్ పరికరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షల్లో కంటి లోపాలు ఉన్నట్లు అనుమానం వచ్చిన శిశువులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించాలని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), ఏఎన్ఎంలకు సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఆరోగ్య సిబ్బంది నైపుణ్యాలు మరింత మెరుగుపడి చిన్నారులకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో ఆర్క్ లైట్ పరికరం వినియోగం, రెడ్ రిఫ్లెక్స్ పరీక్ష, పుట్టుకతో వచ్చే కంటి లోపాల గుర్తింపు, అనుమానిత కేసులను ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించే విధానం తదితర అంశాలపై ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు ఆరోగ్య సిబ్బందికి సవివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాందాస్, డాక్టర్ దినేష్, కార్యక్రమ అధికారులు, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, జిల్లాలోని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ 92 వ జయంతి వేడుకలు

**ప్రజా నౌక గద్దర్ వర్ధంతి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 6**



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇందిరా గాంధీ భవన్లోతెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి తెలంగాణపైఅవగాహన తీసుకొచ్చిన వ్యక్తి అని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ముందు వరుసలో ఉంటారని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండలోని ఇందిరా భవన్లో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలలో మంత్రి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంతేకాక గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి కూడా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని, విద్యార్థి దశనుండే కాకుండా, పదవి విరమణ పొందిన తర్వాత కూడా తెలంగాణ కోసం ఆయన కృషి చేశారని చెప్పారు.నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పలు సందర్భాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ తెచ్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకాంత్ చారి లాంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 70,000 మంది నిరుద్యోగులకు ఉద్యో గాలు ఇచ్చామని, అంతేకాక మరో ఏడు వేల పోలీసు ఉద్యోగాలు నింపనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాక వీలైనంత త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ ద్వారా మరి కొంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటైన తర్వాత సుమారు 2000 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆగిపోయిన ఎస్ఎల్ బి సి సొరంగం పనులు కూడా నడుస్తున్నాయని, 700 మీటర్ల పని పూర్తయిందని, ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్బీ సి పూర్తి చేసి దేవరకొండ మొదలుకొని బ్రాహ్మణ వెల్లేముల వరకు అన్ని ప్రాంతాలకు సాగునీరు ఇచ్చి నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని, ఎంత కరువు వచ్చినా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికిఎస్ఎల్బీసీ ద్వారా పంటలకు సాగు నీరు అందించే విధంగా డిజైన్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎస్ఎల్బీసీ తో పాటు, తెలం గాణలోని పాలమూరు – రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. ప్రపంచం ఉన్నంతవరకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి గద్దర్వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ తెలంగాణ కోసం కృషి చేసిన వారిలో గద్దర్ ఒకరని, ఆయన తన పాట ల ద్వారా తెలంగాణలో ఊరూరా తిరు గుతూ పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారని తెలుపుతూ గద్దర్ కు ఘన నివాళులర్పించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు .అనంతరం మంత్రి ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కలెక్టర్



**కామారెడ్డి, ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన గొప్ప మేధావి, విద్యావేత్త, ఉద్యమకారుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సమాజ అభివృద్ధి, విద్యా వికాసం, సామాజిక న్యాయం, ప్రాంతీయ సమానత్వం కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రజల ఆకాంక్షల సాధనకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. ఆచార్య జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, బిసి వెల్ఫేర్ నరసయ్య, టీఎన్జీవో అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఫిజియో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, సెక్రటరీ సాయిరెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు సబబు కాదు

**కాంగ్రెస్ పార్టీ నాయకుని క్షమాపణకు డిమాండ్....**



**మంచిర్యాల /రామకృష్ణాపూర్/ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి)**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేశ్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికెల శ్రవణ్, గాజుల చంద్రకిరణ్ మాట్లాడుతూ..ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని పాటించడం ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. క్షమాపణ చెప్పకపోతే పైడిమల్ల నర్సింగ్ కు సంబంధించిన అక్రమాలు, భూ దందాల వివరాలను ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిగత విమర్శలు, అసభ్య వ్యాఖ్యలకు పాల్పడకుండా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాయకులు జిలకర మహేష్, పిల్లి సతీష్,దేవి సాయి కృష్ణ, మనీ, కంది క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**నిజామాబాద్, ఆగస్టు 06 :**

**జయంతి వేడుకలో కలెక్టర్ భవేష్ మిశ్రా**



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ఆశ, శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా అలుపెరుగని కృషి చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాగా, అంతకుముందు కంటేశ్వర్ చౌరస్తాలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిణి రజిత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో మృతిచెందిన బాధిత కుటుంబానికి చెక్కు అందచేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బాలాజీ ఆనుకోడ గ్రామానికి చెందిన దుబ్బుల లక్ష్మి గతంలో రవీంద్రనగర్ అటవీ ప్రాంతంలో అడవి పంది దాడిలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రభుత్వం వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు తొలి విడతగా రూ.5 లక్షల విలువైన చెక్కును కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసు లో మృతురాలి కుమా రుడు దుబ్బుల నారాయణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మరియు ఫారెస్ట్ డివిజనల్ అధికారి అప్పయ్య అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతల మానేపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బుల నానయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు దుబ్బుల వెంకన్న, కార్జెల్లి సర్పంచ్ చౌదరి నారాయణ అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ కె. జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన మార్గనిర్దేశం చేసి, మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.తెలంగాణ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా 6 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**

**పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేయాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ జయంతి వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, జిల్లా ఖజానా అధికారి సరోజ, ఎల్డిఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి... అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**పెద్దపల్లి, ఆగస్టు-6 (వుదయం ప్రతినిధి)**

**యువత మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి,'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.గురువారం



సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు, బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతరచెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ మేరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి నషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సిపిఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కరీంనగర్ ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

**వసతుల కల్పనలో ఇబ్బందులు రానీయొద్దు :కలెక్టర్**



పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు విద్యార్థులకు మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

**తెలంగాణ ఆకాంక్షను ప్రజా ఉద్యమంగా మలిచిన మహనీయుడు**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన జయశంకర్, ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ తెలంగాణ ఆకాంక్షను ప్రజా చైతన్యంగా మలిచారని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికే కాకుండా భావితరాలకు సైతం మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. సమాజం పట్ల అంకితభావంతో సేవలందించిన జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ వడ్లూరి రవీందర్‌కు ఘన సత్కారం

**ధర్మపురి ఆగస్ట్06(వుదయం ప్రతినిధి):**

**బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో సన్మానం**



జాతీయ ఉత్తమ ఫోటో జర్నలి స్ట్ అవార్డుకు ఎంపికైన ప్రముఖ ఫోటో జర్నలిస్ట్ వడ్లూరి రవీంద ర్‌ను బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ ప్రతినిధులు గురువారం ఘనంగా సత్కరించారు. బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ టౌన్ కన్వీనర్ కొత్తపెల్లి కిషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, ధార్మిక సెల్ ప్రతినిధులు పాల్గొని రవీందర్‌ను పూలమాలలు, శాలువాతో అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫోటో జర్నలిజంలో రవీందర్ చేసిన కృషికి గాను జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమ న్నారు. సమాజంలోని అనేక అంశాలను తన కెమెరా కంటితో బంధించి వార్తలకు ప్రాణం పోశా రని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా కో-కన్వీనర్ కల కోట రాజేష్, ముత్యపు రాధిక, కో-కన్వీనర్లు దివిటి శ్రీకాంత్, మిర్యాల అనుష, నాయకులు ముత్యపు రమేష్, లక్ష్మీనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-563 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన కలెక్టర్



**జగిత్యాల ఆగస్టు 05 (వుదయం ప్రతినిధి)**

జాతీయ రహదారి ఎన్‌హెచ్.563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు కోరుట్ల (101) తాటిపల్లి (85) చలిగల్ (04) గ్రామాలకు చెందిన గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 189 మంది అవార్డుదారుల (అవార్డ్స్ ) కేసులపై విచారణ చేపట్టారు ఈ సందర్భంగా భూమి యజమానులు వారి తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే జగిత్యాల కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు రికార్డులు చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి కలెక్టరేట్ జీ సెక్షన్ సుపరేండెంట్ ఉదయ్ కుమార్ న్యాయవాదులు భూసేకరణ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**ధర్మపురి,ఆగస్టు6(వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆజన్మాంతం పోరాడిన మార్గ దర్శకుడు,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. గురువారం ధర్మపురి పురపాలక సంఘం కార్యాల యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడిగా జయశంకర్ గారు చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన జీవితాంతం చేసిన ఉద్యమ పోరాటం మరువలేని దని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరు గైన పాలన,సేవలు అందించ డమే ప్రతి ప్రజాప్రతినిధి,అధి కార యంత్రాంగం యొక్క ప్రాథమిక బాధ్యత అని పిలుపునిచ్చారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎం ఎస్ కె ఎల్ ఎత్తిపోతల పథకం పై సీట్ విచారణజరపాలి

- ముంపు గ్రామాలను ప్రత్యేక కమిటీతో గుర్తించాలి
- బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్



**నారాయణపేట ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా జయమ్మ చెరువు భూ సేకరణ విషయంలో పేరవర్క్ ప్రభుత్వ భూముల అంశంపై సిట్‌తో విచారణ జరిపించాలని, ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురయ్యే గ్రామాలను ప్రత్యేక కమిటీ ద్వారా గుర్తించాలని బీఆర్ఎస్ దామరగిద్ద మండల అధ్యక్షుడు సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరగిద్ద మండలంలో నిర్మిస్తున్న రెండు రిజర్వాయర్ల వల్ల మండల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కాన్ కుర్తి రిజర్వాయర్ కారణంగా సుమారు 1,200 ఎకరాలు, లక్ష్మీపూర్ రిజర్వాయర్ కారణంగా 500 ఎకరాల భూమి ముంపునకు గురవుతున్నప్పటికీ, దామరగిద్ద మండలానికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దామరగిద్ద మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువుల కట్టలను మరమ్మతు చేసి చెరువుల పూడికలను తొలగించి మండలంలోని రిజర్వాయర్ల ద్వారా నీటిని చెరువులను నింపి రైతులకు సాగు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పక్కన ఉన్న ముంపు గ్రామాల సమస్యలను ప్రత్యేక కమిటీతో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టెడిపల్లి రాంరెడ్డి, ఉడుములగిద్ద భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ న్యాయ కళాశాలలో లా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**మహబూబ్ నగర్ జిల్లా 06ఆగస్టు (వుదయం బ్యూరో)**

పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్ న్యాయ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తొలి విడత లా అడ్మిషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. భూమయ్య తెలిపారు. మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా కళాశాలకు హాజరై తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించి, సర్టిఫికెట్ ధ్రువీకరణతో పాటు అడ్మిషన్ సంబంధించిన అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేసి ప్రవేశాన్ని ఖరారు చేసుకోవాలని ఆయన సూచించారు. అడ్మిషన్ సమయంలో విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (TC), స్టడీ/బోనఫైడ్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్ (వర్తిస్తే), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తదితర అవసరమైన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించబడిన విద్యార్థులకే అడ్మిషన్ మంజూరు చేయబడుతుందని, యూనివర్సిటీ నిబంధనల ప్రకారం నిర్ణీత ఫీజులు చెల్లించి అడ్మిషన్‌ను ఖరారు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు కళాశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## కలెక్టరేట్లో క్యాంటిన్ ఆకస్మిక తనిఖీ...జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్ 6ఆగస్టు (వుదయం ప్రతినిధి)**

కలెక్టర్ కార్యాలయంలోని మహిళా శక్తి క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. గురువారం ఆమె మహిళా సంఘాలతో నిర్వహిస్తున్న మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భోజన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. అందిస్తున్న ఆహారం నాణ్యత ఎలా ఉందని, ఏవైనా ఇబ్బందులు లేదా ఫిర్యాదులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా లేదా నాసిరకం ఆహారం అందిస్తున్నట్లు తేలినా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్ నిర్వహణలో పరిశుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించండి

- బీఎల్ఏలు, సూపర్‌వైజర్లకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సూచన

**నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

సమగ్ర ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో బాధ్యతతో నిర్వహిస్తూ ప్రతి ఓటరితో సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి సూచించారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐఆర్ గడువు ముగింపు దశకు చేరుకున్నందున ఇప్పటివరకు జరిగిన కసరత్తు, సాధించిన పురోగతిపై చర్చించినట్లు తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ ఓటర్లను కాపాడటంలో నిర్లక్ష్యం వహించిన వారిపై పార్టీ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

బూత్ స్థాయి నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఓటరిని సంప్రదించాలని కోరారు. గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ కోసం సంబంధిత బీఎల్ఓలకు సకాలంలో అందజేయాలని, బీఎల్ఏలు బూత్‌ల వారీగా సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో టీపీసీసీ పార్లమెంట్ ఇన్‌చార్జి రాచమల్ల సిద్దేశ్వర్, పీసీ కోఆర్డినేటర్ రాచర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల అభివృద్ధికి వేగం

- నిర్వాసితులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..
- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**గద్వాల, ఆగస్టు 06 (వుదయం బ్యూరో)**



ర్యాలంపాడు, చిన్నోనిపల్లి, నాగర్‌దొడ్డి పునరావాస గ్రామాల్లో నిర్వాసితులకు మెరుగైన జీవన వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలను వేగవంతం చేస్తోంది. అన్ని మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందించడంతో పాటు అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పునరావాస (ఆర్అండ్ఆర్) కేంద్రాల సమీక్ష సమావేశంలో వారు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ర్యాలంపాడు ఆర్అండ్ఆర్ గ్రామంలో గృహ నిర్మాణాల కోసం అదనంగా ఐదు ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిర్వాసితుడికి ప్లాట్లు కేటాయించి గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పునరావాస గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పాఠశాల భవనాలు, ఆలయాల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జూరాల నీటి విడుదలపై త్వరలో నిర్ణయం జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో కుడి కాలువ ఆయకట్టు రైతులు వరి సాగు చేపట్టే పంట చేతికొచ్చే వరకు నీటి సరఫరాపై స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినందున రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ శాఖ సూచించిందని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ నీటి విడుదల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో అధికారిక నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడీ సూకరాజు, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ సురక్ష

- గ్రామీణ స్థాయి వరకు అవగాహన తీసుకెళ్లాలి
- కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
- ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

**నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (వుదయం బ్యూరో):**



బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు అందించడం తప్పనిసరి అని, తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ సురక్ష అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత వైద్య, ఆశా, అంగన్‌వాడీ సిబ్బందిపై ఉందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎంపీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర గ్రౌండ్ నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఎమ్మెల్సీ సంయుక్తంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలి 6 నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, ముర్రుపాలు శిశువుకు తొలి టీకా వంటివని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో బాలింతలు గౌరవంగా పాలిచ్చేందుకు బస్టాండ్లు, ఆసుపత్రుల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తామన్నారు. నాగర్ కర్నూల్, అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లిపాల బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ "తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు అమృతంతో సమానం" అన్నారు. ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రయోజనాలు వివరించి ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, డీఎంహెచ్ఓ డాక్టర్. కృష్ణ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఉషారాణి, డాక్టర్. పుల్లారెడ్డి, డాక్టర్. హరిప్రియ, డాక్టర్ రోహిత్ కుమార్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్, జిల్లా మెడికల్ అండ్ డ్రగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా, మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్యులు, నర్సింగ్, మెడికల్ విద్యార్థులు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది, మెడికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల మహిళ సమైక్య, గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే

- మైనాంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల మహిళా సమైక్య భవనం గ్రామపంచాయతీ భవనాలను మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ వచ్చినప్పటినుండి గ్రామాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి సేవా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. మరి నందగోకూల్ గ్రామానికి దాదాపు 50 లక్షల రూపాయలతోటి ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగింది. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం అయితేనేమి మహిళా భవన్ భవనం అయితేనేమి కొత్త రోడ్లు అయితేనేమి మరి సర్పంచ్ అడిగినట్టు ఇంకా ఏవైతే అవసరమున్నయో అన్ని కూడా చేసే బాధ్యత కూడా నాది అని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. మీ అందరి ఆశీర్వాదం దీవెన దయ ఉంటే అన్ని విధాలుగా కూడా ఈ గ్రామాన్ని ఈ మండలాన్ని ఈ నియోజకవర్గాన్ని మరి అభివృద్ధి సేవా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, ఏపీఎం అశోక్, గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ కుమార్, విద్యుత్ ఏఈ గణేష్, మిషన్ భగీరథఏఈ బిక్షపతి, మాజీ ఎంపీపీ సిద్ధ రాములు, సర్పంచులు బొమ్మన మల్లేశం,కనకరాజు,ప్రవీణ్, సుశీల,సునీత, ఉప సర్పంచులు మహేందర్, సూరా రాములు, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నసీరుద్దీన్, అమరసేనారెడ్డి, కొమ్మటబాబు, వైవెంకటేశం, కల్వకుంట సొసైటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పంజా మహేందర్,మహేష్, అందే స్వామి, బాలరెడ్డి, హనుమంత రెడ్డి, లక్ష్మా గౌడ్, శ్రీనివాస్, మ్యాదరి నర్సింలు, కృష్ణ యాదవ్, సీసీలు అమృత, రవీందర్, వెంకట్రాజ్యం, గ్రామ సమైక్య అధ్యక్షురాలు శాంత, కోశాధికారి వాణి, వివోఏ మంగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు

- సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ డిమాండ్

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, చైర్మన్ అనువోజు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల కోసం పాటను ఉద్యమ ఆయుధంగా మలిచిన మహనీయుడు గద్దర్ అని కొనియాడారు. నిరుద్యోగ ఉద్యమ కళాకారులమైన తాము గద్దర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజల పక్షాన పాటల ద్వారా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకుని సిద్దిపేటలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసు పిన్నింటి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుంచం శ్రీనివాస్, పిల్లిట్ల బుజంగం, జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ చిన్నగుండవెల్లి, ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, తునికి రాజు, పాకాల భూపతి, సంయుక్త కార్యదర్శులు బొల్లం రాజేష్, ధనరేఖ, ప్రచార కార్యదర్శి చిన్నగుండవెల్లి రాజు, కోశాధికారి కందకట్ల రాజు, సలహాదారులు ఇనుప సురేష్, శశిధర్ పిల్లిట్ల, కమిటీ సభ్యులు ఐరేణి రేణుక, బండ రాణి, అగిల్ల స్వాతి, శ్రీనివాస్, బొల్లం, పిన్నింటి బాబు, మచ్చ ఉషన్, రమేష్,ఎల్లం, బిక్షపతి విష్ణుతో పాటు పలువురు నిరుద్యోగ ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి, ఆగస్టు 6:--వుదయం.**



తెలంగాణ రాష్ట్ర సాధనను జీవిత లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించి, తన జీవితాన్ని తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని చారిత్రక, సామాజిక, ఆర్థిక ఆధారాలతో ప్రపంచానికి వివరించిన దార్శనికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాకుండా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా మేధావి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సైద్ధాంతిక దిశానిర్దేశం చేసిన ఆయన రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు ఉద్యమానికి అపారమైన మేధోబలాన్ని అందించాయని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు, సమానత్వం, ప్రాంతీయ న్యాయం, సామాజిక చైతన్యంపై చేసిన అధ్యయనాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు .

అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ చూపిన విలువలు, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అందరూ కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య

**నాగర్ కర్నూల్, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు.

విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా జయశంకర్ చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటికీ సమకాలీనమైనవని అన్నారు. యువత జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ద్వారా జయశంకర్ ఆశయాల సాధనకు తోడ్పడాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటయ్య, ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్డు పనులు వేగవంతం



**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన చెట్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల మార్పిడి, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు ప్రస్తుతం వేగంగా నిర్వహిస్తున్నారు.ఈ అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీ లక్ష్మణ్ తదితర అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అవసరమైన సూచనలు చేశారు.

బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం



- ఎమ్మెల్యే జిఎంఆర్
- పటాన్చెరులో ఘనంగా జయంతి వేడుకలు.. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**పటాన్చెరు (వుదయం):**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలి



**వనపర్తి ఆగస్టు 6 (వుదయం ప్రతినిధి**

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) ప్రకారం జిల్లాలోని గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ఆదేశించారు.

గురువారం మదనాపూర్ మండలంలోని నర్సిగాపూర్ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, ఫార్మ్ పాండ్ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రూపొందించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా సమర్థవంతంగా అమలు చేయాలని మండల స్థాయి అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిలో నాణ్యతతో పాటు పారదర్శకతను పాటించాలని, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, డీపీఓ రఘునాథ్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, సెర్ప్ ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 06 (వుదయం ప్రతినిధి):**

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గురువారం కల్వకుర్తి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఏకరీతి దుస్తులు పంపిణీ చేశారు. జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. యువతకు క్రీడల్లో అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని, విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి..

## తెలంగాణ సిద్ధాంతకర్త జయంతి వేడుకలు..



రాయపర్తి, జూలై 6 (ఉదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ చైతన్యానికి మార్గదర్శకుడు, తెలంగాణ రాష్ట్ర సాధనకు మేధోబలంగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ జినుగుఅనిమిరెడ్డిమాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, రామ్ చందర్, ఉప్పలయ్య, రామ్, పెద్దగోళ్ళ రాజు, సంకినేని ఎల్లస్వామి, శ్రీనివాస్, రవి, సకినాల రామన్న, తెరల సదానందం, విష్ణు, రమాకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ సహేంద్ర...

రాయపర్తి ఆగస్టు 6 (ఉదయం ప్రతినిధి): ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రాయపర్తిగ్రామంలోనీ అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్ర పాల్గొని తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారే సహేంద్ర మాట్లాడుతూ, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే ఉత్తమ ఆహారమని తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి శిశువులకు సంపూర్ణంగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు తల్లిపాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వివరించారు. శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర అత్యంత కీలకమని, ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్న , రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ ఐత విజయ రాణి, చంద్రకళ, శశిరేఖ, కృష్ణవేణి, కవిత, సరోజ,ఏఎన్ఎంలు, జయలత, ఆయా ఐత లక్ష్మి,గ్రామ పెద్దలు, మహిళలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ ఘనంగా జయంతి వేడుకలు



వర్ధన్నపేట , ఆగస్టు 6 ( ఉదయం ప్రతినిధి ):
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధన్నపేట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగం, చూపిన మార్గం, అందించిన స్ఫూర్తి ఎల్లప్పుడూ చిరస్మరణీయమే అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని జోహార్లు ప్రొఫెసర్ జయశంకర్ కు అని బిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి,మాజీ డైరెక్టర్ పొట్లపెల్లి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు పిట్టల రాజు,సీనియర్ నాయకులు శ్రీరాంమోజు యాకంభ్రచారి, తాంద్ర రాజేందర్, బొడ్డు పెల్లి శ్రీకాంత్,రాయపురం సాంబయ్య, మునుకుంట్ల రాము, అనిల్,సిద్ధు,బేతి సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సేవలు చిరస్మరణీయం..

## - చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



వర్ధన్నపేట ఆగస్టు 6( ఉదయం ప్రతినిధి): తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారంఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను లోతుగా అధ్యయనం చేసి, ప్రత్యేక రాష్ట్రం అవసరాన్ని శాస్త్రీయంగా ప్రపంచానికి వివరించిన గొప్ప మేధావి జయశంకర్ అని అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, తెలంగాణ సమాజం పట్ల చూపిన అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేయడమే జయశంకర్ సార్‌కు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ కమ్మం కృష్ణ, కౌన్సిలర్ బెజ్జం పాపరావు, నాయకులు నేతవాత్ రాజేందర్, అన్నమనేని కమలాకర్ రావు, అనిమిరెడ్డి రాంచంద్రరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

ఖానాపురం, ఆగస్టు 6 (ఉదయం ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సిద్ధాంతకర్త మహోన్నత విద్యావేత్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చేసిన త్యాగాలు ఉద్యమ స్ఫూర్తి విద్యా రంగానికి ఎనలేని సేవలు అందించిన మహా వ్యక్తి పోరాటయోధుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పెరక సునీత తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని విద్యార్థులకు తెలుపుతూ, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, స్వీయ గౌరవాన్ని కాపాడడంలో ప్రొఫెసర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండె రఘుపతి



రాయపర్తి , ఆగస్టు 6( ఉదయం ప్రతినిధి):?వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం కీలక నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండె రఘుపతి నియామకం అయ్యారు.? కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వరంగల్ జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాన్ అధికారికంగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన?గుండె రఘుపతి రెండవసారి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే నిజమైన కార్యకర్తకు సముచిత స్థానం దక్కిందని, ఆయన నియామకం వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా ఎస్సీ వర్గాల సంక్షేమానికి మరింత ఊతమిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.?ఈ సందర్భంగా రఘుపతికి నూతన బాధ్యతలు చేపట్టినందుకు పార్టీ శ్రేణులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీనివాస్ కు గుండె రఘుపతి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సైనికులాగా

# ఏనుగుల రాకేష్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు



హసన్ పర్తి ఆగస్టు6 (ఉదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి పై హసన్‌పర్తి మండల కాంగ్రెస్ నాయకులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణుకంట్ల అశోక్, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్, 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్ మాట్లాడుతూ, ప్రజల తీర్పును గౌరవించకుండా ముఖ్యమంత్రి పై వ్యక్తి గత విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాల పై రాజకీయ చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని ఓర్వలేక కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను వెంటనే విరమించు కోవాలని, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏనుగుల రాకేష్ రెడ్డి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ తెలంగాణ దారి దీపం!

## – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



హనుమకొండ, ఆగస్టు (ఉదయం ప్రతినిధి):
తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా హన్మకొండలోని ఏకశిలా పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... 'పుట్టుక నీది, చావు నీది, బతుకంతా తెలంగాణది" అనే చందాన జయశంకర్ సార్ జీవితం సాగిందని, తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడని కొనియాడారు. ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. జయశంకర్ సార్ తన తండ్రికి క్లాస్‌మేట్, స్నేహితుడని... తనతో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గురుతుల్యులని చెప్పారు. తాను తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలోనే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించాలని జయశంకర్ సార్ తనకు మార్గనిర్దేశం చేశారని తెలిపారు. ఆయన సేవలను గుర్తిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి జయశంకర్ సార్ పేరు పెట్టి గౌరవించుకుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్, మాజీ ఎమ్మెల్యే పెద్ది జయంతి వేడుకలు

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.



ఖానాపురం, ఆగస్టు 6 (ఉదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని రెడ్డి పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లోని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల ఇరువురి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువురి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఓడిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, ఉప సర్పంచులు ఉప్పు రాజు, సింగ్ సుధాకర్, భూషబోయిన రాజుయాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, మేకల కుమారస్వామి, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆబోతు అశోక్ యాదవ్, బాదావత్ బాలకిషన్, పీన్నపరెడ్డి తిరుపతిరెడ్డి, జాటోత్ సదర్ లాల్, భూస అశోక్, జాటోత్ బాలునాయక్, ముద్దంగుల సంపత్, ఉడుగుల రాజుయాదవ్, మక్కా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు అన్న ప్రసన్నాలు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

## గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న.



ఖానాపురం, ఆగస్టు 6 (ఉదయం ప్రతినిధి):అంగన్వాడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిన్నపిల్లలకు అన్న ప్రసన్నాలను, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ పల్లెపాటి రాణి తెలిపారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని అంగన్వాడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలను అందించడంతో రోగ నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని పిల్లల తల్లులకు తెలుపుతూ, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలను, చిన్నపిల్లలకు అన్న ప్రసన్నాలను చేసి గర్భిణీ స్త్రీలకు పౌష్టికారం అందించాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిత, వార్డు సభ్యుడు ఎర్రబెల్లి శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు మంజుల, ఐలమ్మ, శాంతమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణకు తుడుం దెబ్బ కృషి

## -ఘనంగా తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడ ఆగస్టు 6(ఉదయం ప్రతినిధి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నగూడెంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, తుడుం దెబ్బ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తుడుం దెబ్బ ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివాసీల హక్కులు, భూములు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం సంస్థ నిరంతరం పోరాడుతోందన్నారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, గిరిజన రక్షణ చట్టాలు, జీవో నెం.3తో పాటు ఆదివాసీలకు కల్పించిన రాజ్యాంగ హక్కులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువత, ఉద్యోగులు, మేధావులు తుడుం దెబ్బ ఉద్యమంలో భాగస్వాములై రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు పూనెం సందీప్, మల్లెల సారయ్య, కుంజ నర్సింగరావు, సిద్దబోయిన భద్రయ్య, మల్లెల లక్ష్మణ్, అలెం జంపయ్య, వజ్జ జగదీశ్వర్, పటేల్ రామన్నగూడెం, తోలేం వెంకన్నతో పాటు ఆదివాసీ ఉద్యోగులు సువర్ణ పాక సుబ్బారావు, అయిలబోయిన జంపయ్య, రేగా పాపారావు, జేజ్జరి రాధిక, గుమ్మడి లలిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## --పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, ఆగస్టు,6 (ఉదయం ప్రతినిధి):విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.
డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 25 మంది విద్యార్థులతో లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్ ను ఏర్పాటు చేశారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, వ్యాధుల సంక్రమణతో ప్రజలు ఇబ్బందులు పడ్డ తరుణంలో సోల్జర్స్ టీం ప్రజలకు అండగా నిలిచే సదుద్దేశంతో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, యాజమాన్యం విద్యార్థులతో సోల్జర్స్ టీమ్ ను ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే సోల్జర్ టీమ్ తో ప్రమాణస్వీకారం చేయించి విపత్కర సమయాల్లో ఫోన్ చేయాల్సిన నంబర్ 9100100488 ను ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అవసరమని తెలిపారు. ఆ దిశగా పాఠశాలల యాజమాన్యాలు,తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. నేటి తరంలో మానవత్వ విలువలు తగ్గుతున్నాయని, సంతానానికి విద్యతోపాటు విలువలు, సేవా దృక్పథం అలవడేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను సోల్జర్స్ టీమ్ గా ఏర్పాటు చేసి వారికి శిక్షణ అందించడం గర్వకారణమని తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో పాఠశాలల్లో సోల్జర్స్ టీమ్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, ఎస్సై తోట మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్ధసాని సురేష్,ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, వైద్యుడు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జాటోత్ హమ్యా నాయక్,మేకల కుమార్, గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, వికాస్,అభ్యాస్ పాఠశాలల కరస్పాండెంట్ లు తాళ్లపల్లి రమేష్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చక్కని ఆరోగ్యం

## వర్షాల్లో చర్మ సంరక్షణకు..!



వర్షాన్ని ఆస్వాదించడమంటే ఎవరికైనా ఇష్టమే! అయితే దీని వల్ల అందంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. ఇంతలోనే వర్షం.. అంతలోనే ఎండ, హ్యుమిడిటీ స్థాయులు ఎక్కువవడం.. ఇలా వెనువెంటనే మారే వాతావరణ పరిస్థితులు అందాన్ని దెబ్బతీస్తాయి. అయితే కొన్ని ఫేస్‌ప్యాక్‌లు వేసుకోవడం వల్ల ఈ కాలంలో చర్మాన్ని సంరక్షించుకోవచ్చంటున్నారు నిపుణులు.

పావుకప్పు రోజ్‌వాటర్‌ని తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ చందనం పొడి, పావు చెంచా పసుపుని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ట్యాన్, పొక్కులు.. వంటివి తొలగిపోయి ముఖం నిగారింపును సంతరించుకుంటుందట. పసుపు, చందనంలో ఉన్న ఔషధ గుణాలు చర్మ సంబంధిత అలర్జీలు రాకుండా చేస్తాయట. రెండు టేబుల్‌స్పూన్ల గ్రీన్ టీ పొడి తీసుకోవాలి. దీనికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, రెండు చుక్కల బాదం నూనె జత చేసి బాగా కలిసే వరకు బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమంలో బాదం నూనెకు బదులు మీ చర్మతత్వానికి సరిపడే ఇతర అత్యవసర నూనెల్ని సైతం ఉపయోగించవచ్చు. ఈ ఫేస్‌ప్యాక్ వేసుకోవడం వల్ల పలు చర్మ సంబంధిత సమస్యలు దరిచేరవు అంటున్నారు నిపుణులు. గుప్పెడు పుదీనా ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. అరటి పండులో సగభాగాన్ని తీసుకొని దాన్ని కూడా మెత్తగా చేసుకోవాలి. ఈ రెండింటినీ బ్లెండర్‌లో వేసి పేస్ట్‌లా చేసుకొని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఫేస్‌ప్యాక్ బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందట. ముల్లంగిలో సగభాగం తీసుకొని దాన్ని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనికి కొద్దిగా నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని పది నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖ చర్మానికి రక్తప్రసరణ బాగా జరుగుతుందట. నిమ్మలో ఉన్న విటమిన్ 'సి' చర్మానికి పోషణనివ్వడంతో పాటు అలర్జీలు రాకుండా చూస్తుందట. ముల్లంగిలో ఉన్న సుగుణాలు ముఖ సౌందర్యాన్ని మెరుగుపరచడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు.

గుడ్డులోని తెల్లసొనకు చెంచా తేనె జత చేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి దట్టంగా పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

అయితే ఈ చిట్కాలు సహజసిద్ధమైనవే అయినప్పటికీ.. చర్మతత్వానికి సరిపడతాయో లేదో తెలుసుకోవడానికి ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారు ఈ ఆహారాలను తీసుకోవడం మరిచిపోకండి..!

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు సాధారణంగా అల్పాహారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే మధ్యాహ్న భోజనం కూడా అంతే ముఖ్యమైంది. సరైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనంలో చేర్చడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగి, అధికంగా తినే అలవాటు తగ్గుతుంది. దీంతో బరువు నియంత్రణ మరింత సులభతరమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గే లక్ష్యంతో ఉన్నవారు మధ్యాహ్న భోజనంలో తృణధాన్యాలను చేర్చుకోవడం మంచిదని సూచిస్తున్నారు. గోధుమ రొట్టెలు, హోల్ వీట్ శాండ్‌విచ్‌లు లేదా ఓట్స్‌తో చేసిన వంటకాలు తీసుకోవచ్చు. ఇవి ఎక్కువసేపు ఆకలి అవకుండా ఉంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచి రోజులో మిగిలిన సమయానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అయితే ఉదయం అల్పాహారంలో ఇప్పటికే తగిన మోతాదులో తృణధాన్యాలను తీసుకున్నట్లయితే మధ్యాహ్నం వాటి పరిమాణాన్ని తగ్గించుకోవచ్చు. కూరగాయలు కూడా బరువు తగ్గే ఆహారంలో తప్పనిసరిగా ఉండాల్సినవే. ముఖ్యంగా బ్రోకోలీ, కాలీఫ్లవర్, పాలకూర వంటి కూరగాయలు పోషకాలతో సమృద్ధిగా ఉండటంతో పాటు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మరింత ప్రయోజనకరమని సూచిస్తున్నారు. అలాగే టమాటా, దోసకాయ వంటి కూరగాయలతో సలాడ్ తయారు చేసుకోవచ్చు. అయితే సలాడ్‌లో మయోనైస్ వంటి అధిక కొవ్వు పదార్థాలు కలిగిన డ్రెస్సింగ్‌లను ఉపయోగించకుండా ఉండటం మంచిది. మధ్యాహ్న భోజనంలో లీన్ ప్రోటీన్లు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. చికెన్, ట్యూనా, టర్కీ వంటి మాంసాహార పదార్థాలు లేదా శాకాహారులు బీన్స్, టోఫు, పప్పుధాన్యాలను తీసుకోవచ్చు. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి, సాయంత్రం చేసే వ్యాయామాలకు అవసరమైన శక్తిని అందించడంలో సహాయపడతాయి. ప్రోబయోటిక్స్ ఉన్న ఆహారాలను కూడా మధ్యాహ్న భోజనంలో చేర్చుకోవడం మంచిదని సూచిస్తున్నారు. పెరుగు లేదా యోగర్ట్ వంటి ఆహారాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. తరచూ గ్యాస్, అజీర్ణం లేదా జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు భోజనంతోపాటు ఒక గిన్నె రైతా తీసుకోవచ్చు. ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, ఆరోగ్యకరమైన పేగులు బరువు తగ్గే ప్రక్రియకు తోడ్పడతాయని నిపుణులు పేర్కొంటున్నారు.



## నేలపై కూర్చుని భోజనం ఎందుకు చేయాలి..



భారతీయ సంప్రదాయంలో నేలపై కూర్చొని భోజనం చేయడం ఒక సాధారణ అలవాటు. అయితే ఆధునిక జీవనశైలిలో టేబుల్, కుర్చీలపై కూర్చొని భోజనం చేయడం ఎక్కువైంది. దీంతో నేలపై కూర్చొని తినే పద్ధతి పాతకాలపు ఆచారంగా చాలామంది భావిస్తున్నారు. కానీ ఆయుర్వేదం ప్రకారం నేలపై కూర్చొని భోజనం చేయడం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అనేక విధాలుగా మేలు చేసే అలవాటు అని పేర్కొంటోంది. ఆయుర్వేదంలో సూచించే విధంగా నేలపై పద్మాసనం లేదా సుఖాసనం మాదిరిగా కాళ్లు మడిచి కూర్చొని భోజనం చేయడం జీర్ణక్రియకు అనుకూలంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకునేందుకు సిద్ధమవుతుందని అంటున్నారు. భోజనం చేసే సమయంలో ముందుకు వంగి ఆహారం తీసుకుని మళ్లీ నిటారుగా కూర్చోవడం వల్ల పొత్తికడుపు కండరాలు చురుకుగా పనిచేసి జీర్ణక్రియకు తోడ్పడతాయని ఆయుర్వేదం వివరిస్తోంది.

నేలపై కూర్చొని భోజనం చేయడం బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఎక్కువగా తినడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కడుపు నిండిన సంకేతాలను సరిగ్గా గుర్తించకపోవడమే. నేలపై కూర్చొని తినడం వల్ల శరీరం ఆ సంకేతాలను మెరుగ్గా గుర్తించే అవకాశం ఉండి, అవసరానికి మించి తినే అలవాటు తగ్గుతుంది. ఈ అలవాటు శరీరానికి బలం, వశ్యతను కూడా పెంచుతుంది. నేలపై కూర్చోవడం వల్ల మోకాళ్లు, తుంటి భాగం, వెన్నెముక, ఛాతీ, చీలమండల కండరాలు సాగి మరింత సులభంగా కదిలేలా మారుతాయి. అలాగే ఎక్కువసేపు కుర్చీలో కూర్చోవడం వల్ల వచ్చే వెన్నునొప్పి, తుంటి భాగంలో బిగుతు వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని చెబుతారు. కాళ్లు మడిచి కూర్చున్న స్థితి నుంచి ఎలాంటి ఆధారం లేకుండా సులభంగా లేవగలిగే వారు ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఉంటాయని ఒక పరిశోధనలో తేలింది. ఈ సామర్థ్యం శరీర బలం, సమతుల్యత, వశ్యతకు సూచికగా ఉంటుంది. నేలపై కూర్చోవడం వల్ల మోకాళ్లు, తుంటి కీళ్లు చురుకుగా పనిచేస్తాయి. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తుంటి, కాళ్లు, పెల్విస్ భాగం బాగా సాగడంతోపాటు కోర్ కండరాలు, చీలమండలు కూడా బలపడతాయి. కీళ్లను తరచూ కదిలించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడి, నడవడం లేదా కూర్చోవడంలో ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది. జీర్ణక్రియ సక్రమంగా జరగాలంటే జీర్ణవ్యవస్థకు సరైన రక్తప్రసరణ అవసరం. నేలపై కూర్చొని భోజనం చేయడం ద్వారా రక్తప్రసరణ జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉంటుంది. కుర్చీలో కూర్చొని భోజనం చేయడంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. నేలపై కూర్చొని ప్రశాంతంగా భోజనం చేయడం శరీరానికే కాకుండా మనసుకు కూడా ప్రశాంతతను కలిగిస్తుంది. ప్రశాంతమైన మనసు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల ఈ అలవాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఒకేసారి మేలు చేసే సంప్రదాయ పద్ధతిగా మారింది.

## అసలు రోజుకు మనం ఎంత ఉప్పును తీసుకోవాలి..

ఉప్పు మన రోజువారీ ఆహారంలో విడదీయరాని భాగం. వంటకానికి సరైన రుచిని తీసుకురావడంలో ఉప్పు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఉప్పును అధికంగా తీసుకుంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సాధారణ ఉప్పులో ఉండే సోడియం శరీరానికి అవసరమైనప్పటికీ, మోతాదుకు మించి తీసుకుంటే రక్తపోటు, గుండె జబ్బులు వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది.



అందుకే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలి? అది శరీరంలో ఎలాంటి పాత్ర పోషిస్తుంది? అధికంగా తీసుకుంటే కలిగే నష్టాలేంటో తెలుసుకోవడం అవసరం. ఉప్పులోని సోడియం శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. రక్తంలో కరిగి రక్తపోటును సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో నీటి సమతుల్యతను కాపాడటంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. సోడియం ఒక ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌గా పనిచేసి కణాల పనితీరు, శరీరంలోని ద్రవాల సమతుల్యత, నరాలు, కండరాలు సక్రమంగా పనిచేయడానికి అవసరమవుతుంది. అయితే సోడియంను అవసరానికి మించి తీసుకుంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు కనిపిస్తాయి. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల మెదడు మందగించినట్లు అనిపించడం, డీహైడ్రేషన్, శరీరంలో నీరు అవడం, కిడ్నీ రాళ్లు, జీర్ణాశయంలో పుండ్లు, రక్తపోటు, పొట్ట ఉబ్బరం, రక్తనాళాలు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పోషకాహార నిపుణుల సూచనల ప్రకారం రోజుకు సుమారు 2400 మిల్లీగ్రాముల సోడియం తీసుకోవడం సరిపోతుంది. సాధారణంగా రోజుకు ఐదు గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదని సూచిస్తున్నారు. శరీరంలో సోడియం లోపం ఉంటే వైద్యుల సలహా మేరకు అదనంగా తీసుకోవాల్సి ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటే కండరాల నొప్పులు లేదా తిమ్మిర్లు, వాంతులు, తల తిరగడం, వికారం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది. శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యంగా ఉంచడంలో మూత్రపిండాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. శరీరంలో సోడియం తక్కువగా ఉన్నప్పుడు మూత్రపిండాలు దానిని నిల్వ ఉంచుతాయి. సోడియం ఎక్కువగా ఉన్నప్పుడు అదనపు పరిమాణాన్ని మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. ఈ సహజ ప్రక్రియ వల్ల శరీరంలో సోడియం స్థాయిలు సాధారణంగా నియంత్రణలో ఉంటాయి. అయితే రక్తపోటు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఉప్పు వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## అవకాడో ఆరోగ్య రహస్యాలు తెలిస్తే విడిచి పెట్టకుండా తింటారు..



అవకాడో ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారంగా విపరీతమైన ఆదరణ పొందుతోంది. ఫిట్‌నెస్‌పై అవగాహన పెరగడంతోపాటు బరువు నియంత్రణకు ఉపయోగపడే ఆహారాల జాబితాలో అవకాడోకు ప్రత్యేక స్థానం లభించింది. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతోపాటు బరువు తగ్గే ఆహార ప్రణాళికల్లో కూడా దీనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అవకాడోను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అవకాడోలో 20కిపైగా విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి5, విటమిన్ బి6 సమృద్ధిగా లభిస్తాయి. అలాగే మెగ్నీషియం, మాంగనీస్, రాగి, ఇనుము, జింక్, ఫాస్ఫరస్, విటమిన్ ఎ వంటి పోషకాలు కూడా ఇందులో ఉంటాయి. అవకాడోలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఒలీక్ యాసిడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఈ కారణంగా అవకాడో గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అవకాడో నూనెను వంటల్లో కూడా ఉపయోగించవచ్చని తెలియజేస్తున్నారు. అవకాడో శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్), ట్రైగ్లిజరైడ్ల స్థాయిలను తగ్గించి, హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలను పెంచడంలో దోహదపడుతుందని చెబుతున్నారు. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇది ఉపయోగపడుతుంది. అవకాడోను రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. దీనిని సలాడ్లు, అవకాడో టోస్ట్ లేదా ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. అవకాడో మృదువైన, క్రీమీ స్వభావం కలిగి ఉండటంతో ఇతర పదార్థాలతో సులభంగా కలిసిపోతుంది. వెల్లుల్లి, ఉప్పు, నిమ్మరసం వంటి పదార్థాలతో కలిపి గ్వాకమోలే అనే ప్రసిద్ధ డిప్‌ను కూడా తయారు చేసుకోవచ్చు. అవకాడోలో అరటి పండ్ల కంటే ఎక్కువ పొటాషియం ఉంటుంది.

## ఆ సమయంలో... బిడ్డకు పాలు ఎందుకివ్వాలంటే..!

తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠమైనవి. అవి తాగడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరగడమే కాదు, ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యమూ బాగుంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే వాటి ప్రాశస్త్యం గురించి అవగాహన కలిగించేందుకు ప్రభుత్వాలు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆ పాల గురించి కొన్ని సంగతులు!



పాలు తాగడానికి ఇష్టపడవచ్చు.

పాల ఉత్పత్తికి కారణమైన ప్రొలాక్టిన్ హార్మోన్ అర్ధరాత్రి రెండు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకూ ఎక్కువగా స్రవిస్తుంది. కాబట్టి ఆ సమయంలో బిడ్డకు పాలు పట్టించడం లేదా పంపింగ్ చేయడం వల్ల మరుసటి రోజు ఎక్కువ పాలు ఉత్పత్తి చేయమని శరీరానికి సంకేతం వెళుతుంది. అలా కాకుండా రాత్రివేళ ఇవ్వడం మానేస్తే భవిష్యత్తులో ఉత్పత్తిని తగ్గించమని సంకేతం వెళ్లే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

తినే ఆహారాన్ని బట్టి పాల రుచి మారుతుంది. బిడ్డ పెరుగుదల, అభివృద్ధికి అనుగుణంగా వాటిల్లోని పోషకాలు నిరంతరం మారుతుంటాయి. అందుకే వీటికి పునఃసృష్టి ఎప్పటికీ సాధ్యం కాదు. ఏడాది దాటినా పాలు ఇవ్వడం వల్ల కొన్ని రకాల వ్యాధులు ముఖ్యంగా రొమ్ము, అండాశయ క్యాన్సర్లు; టైప్-2 డయాబెటీస్, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, ప్రసవానంతర డిప్రెషన్... వంటివి వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ప్రసవం తరవాత గర్భాశయం సాధారణ పరిమాణానికి రావడానికి సాయపడుతుంది. మొదటి 3 నుంచి 12 నెలల వరకూ పాలను ఉత్పత్తి చేయడానికి శరీరం రోజుకు 300-500 క్యాలరీలను ఖర్చుచేస్తుంది. దాంతో గర్భధారణ సమయంలో పెరిగిన బరువునీ తగ్గించుకోవచ్చు!

బిడ్డనే గమనిస్తూ కబుర్లు చెబుతూ లాలిస్తూ పాలిచ్చే తల్లులు శిశువుని ఎక్కువగా అర్థం చేసుకోగలరు. ఇది భవిష్యత్తులో వాళ్ల ప్రవర్తనను తీర్చిదిద్దేందుకూ తోడ్పడుతుంది. అలాగే తల్లీబిడ్డల మధ్య భావోద్వేగ బంధం బలపడుతుంది.

ప్రసవించగానే వచ్చే లేత పసుపు రంగు ద్రవం... దీన్నే కొలొస్ట్రమ్ లేదా ముర్రు పాలు అంటారు. ఇందులో యాంటీబాడీలు సమృద్ధిగా ఉండటంతో బిడ్డకు ఇచ్చే తొలి టీకాగానూ పేర్కొంటారు. కార్బోహైడ్రేట్లు తక్కువ; కొవ్వులు, ప్రొటీన్ ఎక్కువగా ఉండే కొలొస్ట్రమ్ నవజాత శిశువును ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. పొట్టలో మైక్రోబయోమ్‌ను ఏర్పరచడంలో సాయపడుతుంది. అందుకే ఇది శిశువుకి సూపర్‌ఫుడ్ కూడా! అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం- తల్లిపాలు తాగే పిల్లల్లో నాడీ సంబంధిత అభివృద్ధి బాగుంటుంది. దీర్ఘకాలంలో శారీరక, దంత ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. ఆస్తమా, మధుమేహం, చెవి ఇన్ఫెక్షన్లు, డయేరియా, న్యుమోనియా, ల్యుకేమియా... వంటివి వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అమ్మపాలు గంటన్నరలోనే జీర్ణమవుతాయి. అందుకే కొంతమంది పిల్లలు తరచూ ఆకలితో లేస్తుంటారు. ఉదయం పూట వచ్చే పాలు పలుచగా దాహం తీరేలా ఉంటాయి. రాత్రివేళల్లో ఇచ్చే పాలల్లో కొవ్వు పరిమాణం ఎక్కువ. ఒక రొమ్ములో పాలు త్వరగా స్రవించవచ్చు. అందువల్ల బిడ్డ ఆ రొమ్ము పాలు తాగడానికి ఇష్టపడవచ్చు.

## మైదాకు బదులుగా..!

మైదా పిండి.. మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా కనిపించే పదార్థం. బ్రెడ్, సమోసాలు, కేకులు, బిస్కట్లు, బోండాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఆహార పదార్థాల్లో మైదా కనిపిస్తుంటుంది. అయితే ఈ పిండిలో శరీరానికి కావాల్సిన పోషకాలు తక్కువ మోతాదులో ఉంటాయి. అలాగే రక్తంలోని చక్కెర స్థాయిలను అమాంతం పెంచేస్తుంది. అయితే రుచిగా ఉంటుందనో, తేలిగ్గా వంట పూర్తవుతుందనో చాలామంది ఈ పిండిని వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో మైదాకు బదులుగా కొన్ని పిండి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చంటున్నారు.

ఇటీవలి కాలంలో ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకునేవారి సంఖ్య పెరుగుతోంది. ఇందులో భాగంగా చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో రాగులు ముందు వరుసలో ఉంటాయి. రాగుల్లో క్యాల్షియం, ఐరన్‌తో పాటు అమైనో అమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. రాగి పిండితో రోటీల దగ్గర్నుంచీ లడ్డూల వరకు పలు వంటకాలు చేసుకోవచ్చు. అంతేకాదు.. మైదా పిండి లాగా సాగే గుణం కూడా దీనికి ఉండదు. ఇందులోని క్యాల్షియం ఎముకల దృఢత్వానికి ఉపయోగపడుతుంది. పిల్లల దగ్గర్నుంచీ పెద్దల వరకు ప్రతి ఒక్కరూ నిస్సంకోచంగా రాగి పిండిని తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. బరువు తగ్గాలనుకునే వారు చాలామంది ఓట్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటారు. ఇందులో కార్బోహైడ్రేట్లతో పాటు మాంసకృత్తులు, పీచు అధిక మొత్తంలో ఉంటాయి. అలాగే శరీరానికి కావాల్సిన ఇతర పోషకాలు కూడా ఇందులో మెండుగా ఉంటాయి. ఈ క్రమంలోనే మైదాకు బదులుగా ఓట్స్ పిండిని కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఓట్స్ పిండితో ప్యాన్‌కేక్స్, రోటీలు, కుకీస్, మఫిన్స్‌తో పాటు మసాలా వడలు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు. జొన్నల్లో శరీరానికి కావాల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంతో పాటు శరీర బరువుని అదుపులో పెట్టుకోవడానికి ఉపయోగపడతాయి. జొన్న పిండితో రొట్టెలతో పాటు దోశలు, ఉప్మా, లడ్డూలు, మఫిన్లు, మురుకులు.. మొదలైనవి కూడా చేసుకోవచ్చు. మైదా పిండికి బదులుగా ఆహారంలో జొన్న పిండిని భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు.

అలాగే మైదా కంటే గోధుమ పిండితో చేసిన వంటకాలు కొంతవరకు మంచివంటున్నారు నిపుణులు. భారతీయ వంటకాల్లో ఎప్పట్నుంచో గోధుమ పిండికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఫైబర్, బి విటమిన్లు.. మొదలైన పోషకాలు ఎక్కువగా ఉంటాయి.

వీటితో పాటు మైదా పిండికి బదులుగా శెనగ పిండి, బాదం పిండి వంటివి వాడుకోవచ్చంటున్నారు నిపుణులు.



## ఎయిరిండియా కొత్త సీఈఓగా టెవోల్డే గెబ్రెమరియం

ఎయిరిండియా కొత్త సీఈఓ, ఎండీగా ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ మాజీ అధిపతి టెవాల్ గెబ్రెమరియను నియమించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రాజీనామా చేసిన క్యాంప్‌బెల్ విల్సన్ స్థానంలో టెవాల్ నియమితులయ్యారు. అత్యంత విజయవంతమైన విమానయాన సంస్థల అధిపతుల్లో ఒకరిగా గెబ్రెమరియ విస్తృత గుర్తింపు పొందారని ఎయిరిండియా పేర్కొంది. అగ్రగామి అంతర్జాతీయ విమానయాన సంస్థగా ఎదిగేందుకు ఎయిరిండియా చేపట్టిన పరివర్తన ప్రయాణంలో, నాయకత్వ మార్పు కీలకమని తెలిపింది. ఎయిరిండియాలో గెబ్రెమరియ రెండో విదేశీ సీఈఓ. గత సీఈఓ క్యాంప్‌బెల్‌ది న్యూజిలాండ్. ఈయన 2022 జులైలో ఎయిరిండియా సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రాజీనామా చేశారు.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలతో చమురు ధరలు దిగిరావడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. ముఖ్యంగా పీఎస్‌యూ, బ్యాంక్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ 350 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మాత్రం ఫ్లాట్‌గా ముగిసింది. సెన్సెక్స్ 373.76 పాయింట్ల లాభంతో 78,954.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 11.35 పాయింట్లు పెరిగి 24,636.00 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.23 వద్ద ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఎస్‌బీఐ, బీఈఎల్, ఐసీఐసీఐ, ఎటర్నల్, టైటాన్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్, టీసీఎస్, ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 79.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 4,269.48 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఒక రోజు వ్యవధిలో మిల్క్‌మిస్ట్, షిప్ రాకెట్ IPOలు..

ప్రైమరీ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల జోరు పెరిగింది. ప్రతి వారం ఒకటి, రెండు కంపెనీలు ఐపీఓకు సిద్ధమవుతున్నాయి. ఇదే కోవలో మరో రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. డెయిరీ ఉత్పత్తులు తయారుచేసే మిల్క్‌మిస్ట్.. లాజిస్టిక్స్ సంస్థ షిప్ రాకెట్ ఒకరోజు వ్యవధిలో నిధులు సమీకరణకు సిద్ధమయ్యాయి. ఈ రెండు కంపెనీలు కలిపి మొత్తం రూ.3170 కోట్లను మార్కెట్




నుంచి సమీకరించనున్నాయి.

మిల్క్ మిస్ట్ రూ.1,553 కోట్ల ఐపీఓ

మిల్క్ మిస్ట్ డైరీ ఫుడ్ లిమిటెడ్ రూ.1,553 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఆగస్టు 11న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై ఆగస్టు 13న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 10న బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. ధరల శ్రేణిని రూ.133–140గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో రూ.1,428 కోట్ల విలువైన తాజా షేర్లు, మరో రూ.125 కోట్ల విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద ఉండనున్నాయి. 50 శాతం క్వాలిటీ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు, 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను కేటాయించారు. కంపెనీ షేర్లు ఆగస్టు 18న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాల చెల్లింపు, తమిళనాడులోని పెరుందురైలోని కంపెనీ మౌలిక సదుపాయల విస్తరణకు ఉపయోగించనుంది.

షిప్‌రాకెట్ ఐపీఓ రూ.1,617.5 కోట్లు

గురుగ్రామ్‌కు చెందిన షిప్‌రాకెట్ కంపెనీ రూ.1,617.5 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఆగస్టు 12 నుంచి సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై 14వ తేదీన ముగియనుంది. ఆగస్టు 11న యాంకర్ బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. ధరల శ్రేణిని రూ.92–97గా నిర్ణయించింది. రూ.885.5 కోట్లు తాజా షేర్ల విక్రయం కింద, మరో రూ.732 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించనుంది. ఈ షేర్లను 75 శాతం క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు, 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు, 10 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించారు. కంపెనీ షేర్లు ఆగస్టు 19న స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. ఈ నిధులను రుణాల చెల్లింపులతో పాటు కంపెనీ వృద్ధికి, సాంకేతికత బలోపేతానికి, వ్యాపార విస్తరణకు కంపెనీ వినియోగించనుంది.

# బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి..



బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో వరుసగా మూడో రోజూ ఈ రెండు లోహాల ధరలు పరుగులు పెట్టాయి. మూడు రోజుల వ్యవధిలో బంగారం రూ.6 వేలకు పైగా పెరగ్గా.. వెండి దాదాపు రూ.11 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం కమొడిటీ మార్కెట్‌లో గోల్డ్ ఫ్యూచర్ అక్టోబర్ డెలివరీ 10 గ్రాముల బంగారం ధర రూ.757 పెరిగి రూ.1.49 లక్షల వద్ద ట్రేడవుతోంది. సిల్వర్ ఫ్యూచర్స్ సెప్టెంబర్ డెలివరీ కిలో వెండి ధర రూ.228 పెరిగి రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర (Gold price) 4,257 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. ఔన్సు వెండి 61.83 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.95.23గా ఉంది. దీన్ని అనుసరించి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1.52 లక్షలు (పన్నులు కలుపుకొని) పలుకుతోంది. ఇటీవల కాలంలో చాలా రోజుల పాటు పుత్తడి ధర రూ.1.45 లక్షల వద్ద కొనసాగుతూ వచ్చింది. ఇక, కిలో వెండి రూ.2.31 లక్షలుగా ఉంది. అమెరికా– ఇరాన్ మధ్య యుద్ధంతో బంగారం, వెండి ధరలు భారీగా దిగి వచ్చిన సంగతి తెలిసిందే. యుద్ధం వల్ల ద్రవ్యోల్బణ భయాలు నెలకొనడం, వడ్డీ రేట్లు పెరుగుతాయన్న అంచనాలతో ఈ లోహాల ధరలు క్షీణించాయి. బంగారం ధర గరిష్ఠాల నుంచి దాదాపు 19 శాతం మేర పతనమైంది. అయితే, ప్రస్తుతం పశ్చిమాసియాలో శాంతివైపుగా అడుగులు పడుతున్నాయి. హర్మూజ్ జల సంధిని తెరిచే విషయంలో ఇరాన్, ఒమన్ మధ్య జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోంది. దీంతో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 80 డాలర్ల దిగువకు చేరింది. అమెరికా డాలరు బలహీన పడడం, ట్రెజరీ ఈల్డ్స్ తగ్గుముఖం పట్టడం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల పెంపు ఉండకపోవచ్చన్న అంచనాలు బలపడడం వంటి పరిస్థితులు బంగారం, వెండికి అనుకూలంగా మారాయి. ఈ క్రమంలోనే వీటికి డిమాండ్ ఏర్పడడంతో మళ్లీ ధరలకు రెక్కలొచ్చాయి.

# గూగుల్‌లో ఉద్యోగమే ఆకర్షణీయం




మనదేశంలో అత్యంత ఆకర్షణీయ 'ఎంప్లాయర్ బ్రాండ్'గా గూగుల్ నిలిచిందని ర్యాండ్‌స్టాడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ (ఆర్ఈబీఆర్) 2026 నివేదిక తెలిపింది. అంటే గూగుల్‌లో ఉద్యోగం చేయాలనుందని అత్యధికులు వెల్లడించారన్నమాట. ఆ తర్వాత స్థానాల్లో టాటా గ్రూప్, అమెజాన్ ఉన్నాయి. తదుపరి స్థానాల్లో శామ్‌సంగ్ ఇండియా (4), ఇన్ఫోసిస్ (5), రిలయన్స్ ఇండస్ట్రీస్ (6), ఐటీసీ గ్రూప్ (7), హిందుస్థాన్ యునిలీవర్ (8), మహీంద్రా అండ్ మహీంద్రా (9), డెల్ టెక్నాలజీస్ లిమిటెడ్ (10) ఉన్నాయని నివేదిక తెలిపింది. 34 దేశాల్లో 1.75 లక్షల మందికి పైగా, మన దేశంలో సుమారు 3,500 మంది నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు ఆర్ఈబీఆర్ 2026 వివరించింది. దీని ప్రకారం.. భారతీయ ఉద్యోగుల్లో 46% మంది రాబోయే 6 నెలల్లో ఉద్యోగం మారాలని యోచిస్తున్నారు. 32% మంది గత 6 నెలల్లో వేరే ఉద్యోగానికి మారామని తెలిపారు.

వ్యక్తిగత జీవితం – వృత్తి మధ్య సమతుల్యత, సమాన అవకాశాలు, వృత్తిపరమైన పురోగతి, జీతం, ఇతర ప్రయోజనాలు, అత్యుత్తమ ప్రతిష్ఠ వంటి అంశాల ఆధారంగా.. ఆయా సంస్థల్లో పనిచేయాలని భారతీయ ఉద్యోగులు నిర్ణయించుకుంటున్నారు. వృద్ధి బాటలో సాగుతూ, పారదర్శకత ఎక్కువగా ఉండి, ఉద్యోగులకు సందర్భాన్ని బట్టి అనుకూలించే – ప్రయోజనాలు కల్పించే సంస్థలను అధికులు ఇష్టపడతారని నివేదిక వివరించింది.

# రూ.1 లక్ష కోట్ల లారస్ ల్యాబ్స్




హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఔషధ కంపెనీ లారస్ ల్యాబ్స్ లిమిటెడ్, రూ.లక్ష కోట్ల మార్కెట్ విలువ ఉన్న కంపెనీల జాబితాలో స్థానం సంపాదించింది. లారస్ ల్యాబ్స్ షేరు బుధవారం బీఎస్ఈలో గరిష్ఠంగా రూ.1858.95 ధర పలికింది. దీని ప్రకారం రూ.1,00,429 కోట్ల మార్కెట్ విలువ సాధించింది. కానీ, ట్రేడింగ్ చివర్లో షేరు రూ.1842.70 వద్ద ముగియడంతో, సంస్థ మార్కెట్ విలువ రూ.99,551.79 కోట్లకు పరిమితం అయింది. స్థానిక ఫార్మా కంపెనీల్లో అగ్రగామిగా ఉన్న దివీస్ లేబొరేటరీస్ ఇటీవలే రూ.2 లక్షల కోట్ల మార్కెట్ విలువను అధిగమించిన విషయం విదితమే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, కొన్ని ఇతర ఫార్మా కంపెనీలు ఇంకా రూ.1 లక్ష కోట్ల మార్కెట్ విలువను అందుకోలేదు. తాజా ఘనతతో మార్కెట్ విలువ పరంగా తెలుగు రాష్ట్రాల నుంచి దివీస్ తర్వాత స్థానాన్ని లారస్ సాధించినట్లు అవుతోంది. ఔషధ రంగంలోని అన్ని విభాగాలకు సంస్థ విస్తరించడం దీనికి ప్రధాన కారణం. ఈ సంస్థ ఏపీఐ (యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రేడియంట్స్), ఎఫ్‌డీఎఫ్ (ఫినిష్డ్ డోసేజ్) ఔషధాలను అందించడంతో పాటు సీడీఎంఓ, బయోటెక్నాలజీ విభాగాల్లో అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. దీనివల్ల విదేశీ కంపెనీలకు పెద్ద ఎత్తున ఔషధాలు ఉత్పత్తి చేసి, అందించే అవకాశాలను సొంతం చేసుకుంటోంది. సమీప భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఆదాయాలు సాధించే అవకాశం ఉన్నందున, సంస్థ మార్కెట్ విలువ ఇంకా పెరిగే అవకాశం ఉందనే విశ్వాసాన్ని మార్కెట్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. లారస్ ల్యాబ్స్ 2005లో ఒప్పంద పరిశోధనా సేవల సంస్థగా ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించింది. హైదరాబాద్ సమీపంలోని శామీర్‌పేటలోని యూనిట్లో తొలుత ఒక్క ఔషధాన్నే ఉత్పత్తి చేశారు. ఇప్పుడు ఈ సంస్థకు హైదరాబాద్, విశాఖపట్నంలలో 15 ఉత్పత్తి కేంద్రాలు, 6 పరిశోధన – అభివృద్ధి యూనిట్లు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 275 కంపెనీలకు ఔషధాలు అందిస్తోంది. 2016లో లారస్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చింది. ఈ షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైనప్పుడు, సంస్థ మార్కెట్ విలువ రూ.4,500 కోట్లుగా ఉంది.







## కోహ్లి సారథ్యంలోని భారత్ వేరు

భారత జట్టు టెస్టు కెప్టెన్సీ నుంచి ఎం.ఎస్.ధోని రిటైరయ్యాక విరాట్ కోహ్లికి జట్టు పగ్గాలు అప్పజెప్పడం ఒక గొప్ప నిర్ణయమని మాజీ ఆటగాడు అజింక్య రహానె అభిప్రాయపడ్డాడు. కోహ్లి, అప్పటి ప్రధాన కోచ్ రవిశాస్త్రి కలిసి జట్టును తిరుగులేని శక్తిగా, దూకుడుకు మారుపేరుగా మార్చారని అతడు అన్నాడు. ఇటీవలే అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన అజింక్య.. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. "ధోని తర్వాత కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన విరాట్, అప్పటి ప్రధాన కోచ్ రవిశాస్త్రి టెస్టు జట్టును దూకుడుకు నిర్వచనంగా మార్చారు. దానివల్లే ప్రపంచ క్రికెట్లో టీమ్ఇండియా శక్తిమంతమైన జట్టుగా రూపాంతరం చెందింది. కోహ్లి సారథ్యంలో భారత జట్టు ఎప్పుడూ రక్షణాత్మకంగా ఉండేది కాదు. మైదానంలో చురుకుగా, ధైర్యంగా ఆడేది. విరాట్ ప్లేయర్లలో ఆత్మవిశ్వాసం నింపేవాడు. అతడి కెప్టెన్సీలో భారత టెస్టు జట్టు ఉన్నత స్థాయికి ఎదిగింది. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో చాలా ఏళ్లపాటు అగ్రస్థానంలో నిలిచింది.

# రోహిత్‌తోపాటు ఆ ఇద్దరి ఆటను చూడాలనుకుంటున్నా: హషీమ్ ఆమ్లా



వన్డే ప్రపంచ కప్ టోర్నీకి మరో ఏడాది మాత్రమే ఉంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యంలో 2027 ఎడిషన్ జరగనుంది. ఇప్పటికే వేదికలు, క్వాలిఫయర్స్ షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ షెడ్యూల్ తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి. అయితే, ఈ మెగా టోర్నీలో భారత్ నుంచి సీనియర్ ద్వయం రోహిత్ – విరాట్ కోహ్లి బరిలోకి దిగడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలోనే దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు హషీమ్ ఆమ్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వచ్చే వరల్డ్ కప్‌లో రోహిత్‌తో పాటు మరో ఇద్దరి ఆటను చూసేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపాడు.

"దక్షిణాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతమైన ఆటగాడు. అలాగే ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ కూడా సూపర్. మెగా టోర్నీల్లో అదరగొట్టేస్తాడు. అతడు ఆడే విధానం చాలా బాగుంటుంది. ఇక భారత్ నుంచి రోహిత్ శర్మ (Rohit Sharma) ఆటను చూడటం నాకెంతో ఇష్టం. అతడి స్ట్రోక్ ప్లేలో అన్ని రకాల షాట్లు ఉంటాయి. వచ్చే వరల్డ్ కప్‌లో ఈ ముగ్గురి ఆటను చూడాలని ఆత్రుతగా ఉంది" అని హషీమ్ ఆమ్లా వెల్లడించాడు.

బ్రెవిస్, హెడ్ వచ్చే ప్రపంచ కప్‌లో ఆడటం ఖాయమే. ఏదైనా గాయమైతే తప్ప వారిని ఆయా బోర్డులు తుది జట్టులో నుంచి తప్పించలేవు. కానీ, రోహిత్ విషయంలోనే పరిస్థితి భిన్నమైంది. అప్పటి వరకూ అతడు ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడంతోపాటు వయసు కూడా 40 దాటనుండటం ప్రతికూలంగా మారనుంది. గంభీర్ – అగార్కర్ జోడీ కూడా రోహిత్‌ను కొనసాగించడంపై సుముఖంగా లేదనే వార్తలు వస్తున్నాయి. మరోవైపు అభిమానులు మాత్రం దూకుడుగా ఆడే రోహిత్‌ను పక్కన పెట్టడం సరైంది కాదనే భావన వ్యక్తం చేస్తున్నారు.

# గత పది నెలలు పరీక్షించాయి



గత పది నెలలు తనను ఎంతగానో పరీక్షించాయని జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా అన్నాడు. దాదాపు ఏడాది కాలంగా తాను ఎదుర్కొంటున్న ఫిట్‌నెస్ సమస్యల గురించి అతడు మాట్లాడాడు. 28 ఏళ్ల నీరజ్.. తొడకండరాల గాయం, ఇంకొన్ని చిన్న చిన్న ఇబ్బందులతో సతమతమయ్యాడు. అందువల్లే ఈ సీజన్‌ను ఆలస్యంగా ఆరంభించాడు. అయితే గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో లయను అందుకున్న అతడు.. 85.83మీ త్రోతో రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. "గత 10 నెలలు నేను ఊహించనంతగా నన్ను పరీక్షించాయి" అని ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో నీరజ్ చెప్పాడు. అనేక గాయాల నుంచి కోలుకున్నానని, కేవలం పోటీపడడం కోసం తపించిపోయానని అన్నాడు. ఓపికగా ఉండడం నేర్చుకున్నానని నీరజ్ తెలిపాడు. "ఈ ఏడాది పోటీపడగలనో లేదో తెలియకున్నా.. ప్రతిరోజూ సాధన చేశా" అని అతడు చెప్పాడు. 2018 గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం నెగ్గిన నీరజ్.. గాయం వల్ల గత 2022 క్రీడలకు దూరమయ్యాడు. నిరుడు సెప్టెంబరులో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌కు కొద్ది రోజుల ముందు అతడికి వెన్నుగాయమైంది. దీంతో ఈ ఏడాది సీడబ్ల్యూజీకి ముందు కేవలం ఒకే ఈవెంట్లో నీరజ్ పోటీపడ్డాడు. గ్లాస్గోలో నీరజ్ కన్నా ఉత్తమ ప్రదర్శన (89.75మీ)తో శ్రీలంకకు చెందిన రుమేశ్ పతిరగె స్వర్ణం చేజిక్కించుకున్నాడు. తన పునరాగమనానికి సహకరించిన సహాయ సిబ్బందికి నీరజ్ కృతజ్ఞతలు తెలిపాడు. "తిరిగి అత్యున్నత స్థాయిలో పోటీపడుతున్నందుకు సంతోషంగా ఉంది. సొంతంగా నాకు ఇది సాధ్యమయ్యేది కాదు. ఎల్లప్పుడూ నాపై విశ్వాసం ఉంచిన వ్యక్తులకు కృతజ్ఞతలు. నా ఫిజియో ఇషాన్ నాకెంతో మద్దతుగా నిలిచాడు.

# భారత్‌తో వార్మప్ మ్యాచ్..




రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమ్ఇండియా తొలుత వార్మప్ మ్యాచ్ ఆడనుంది. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు కొలంబో క్రికెట్ క్లబ్ మైదానంలో శ్రీలంక ఎలెవన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఉదయం 10 గంటలకు మొదలుకానుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షప్రసారం ఉంటుంది. భారత్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ కోసం 15 మందితో శ్రీలంక జట్టును ప్రకటించింది. యువ బౌలింగ్ ఆల్‌రౌండర్ సోనల్ దినూషను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ప్రధాన జట్టులో చోటు దక్కించుకోవడం కోసం పోటీపడుతున్న ఏడుగురు కీలక ఆటగాళ్లు శ్రీలంక ఎలెవన్ టీమ్‌లో ఉన్నారు. కెప్టెన్ దినూషతో పాటు పేసర్లు లహిరు కుమార, విశ్వ ఫెర్నాండో, ఆఫ్ స్పిన్నర్ రమేశ్ మెండిస్, నిషాన్ మదుష్క, పవన్ రత్నాయకే అంజల బండార ఈ జాబితాలో ఉన్నారు.ఇండియా ఎతో మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి ఆకట్టుకున్న లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ దిలుమ్ సుదీర, ఐదు వికెట్లు పడగొట్టిన కేసర నువాంత వంటి ప్రతిభావంతులు కూడా శ్రీలంక ఎలెవన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఆగస్టు 15 నుంచి మొదలుకానున్న రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక ఇంకా అధికారికంగా జట్టును ప్రకటించలేదు. స్పిన్‌కు అనుకూలించే శ్రీలంక పిచ్‌లను అర్థం చేసుకోవడానికి వార్మప్ మ్యాచ్ టీమ్ఇండియాకు బాగా ఉపయోగపడనుంది.

# కామన్వెల్త్‌లో స్వర్ణం నెగ్గినా.. ఆమెకు రివార్డ్ మాత్రం కష్టమే!

కామన్వెల్త్ గేమ్స్‌లో ఆమె బంగారు పతకం గెలిచింది. అదేమీ ఆషామాషీ మెడల్ కాదు. భారత జూడో చరిత్రలోనే తొలి స్వర్ణాన్ని దక్కించుకుంది. మరి అలాంటి అథ్లెట్‌పై రివార్డుల వర్షం కురవాలి. కానీ, ఆమెకు మాత్రం ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. రివార్డు అందుకోవాలంటే మూడు అడ్డంకులను దాటాల్సిన అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ గేమ్స్‌లో 48 కేజీల విభాగంలో అస్మిత దే పసిడి పతకం



నెగ్గిన సంగతి తెలిసిందే. 23 ఏళ్ల అస్మిత త్రిపుర వాసి. అయితే, జూడోలో మాత్రం ఆమె ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఇదే ఇప్పుడు ఇబ్బందిగా మారింది. యూపీలో అథ్లెట్లకు రివార్డులను అందించడం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం 2024లో మూడు ప్రమాణాలను నిర్దేశించింది. ఆ నిబంధనల ప్రకారం అర్హత సాధిస్తే అస్మిత రూ. 1.50 కోట్ల నజరానాను అందుకోనున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో శాశ్వత నివాసిగా బోనఫైడ్ ధ్రువపత్రం ఉండాలి.

అంతర్జాతీయ ఈవెంట్లలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలి.

యూపీ ప్రభుత్వం గుర్తింపు పొందిన కళాశాల / విశ్వవిద్యాలయంలో కనీసం రెండేళ్లపాటు చదవాలి. యూపీ ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను అస్మిత విషయంలో నిర్ధరించడం కాస్త క్లిష్టంగా మారింది. ఈమె త్రిపుర రాష్ట్రానికి చెందిన అథ్లెట్. కానీ జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో ఉత్తర్‌ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే గత మూడేళ్ల నుంచి యూపీ పోలీస్ విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పైన పేర్కొన్న మూడు ప్రమాణాల్లో ఒక్కటి సరిపోతుందని భావిస్తే మాత్రం అస్మితకు యూపీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందడం ఖాయం. కాగా.. గ్లాస్గో క్రీడల్లో తమ అథ్లెట్ల విజేతల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు యూపీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఆర్పీ సింగ్ వెల్లడించారు.

# వుదయం సినిమా


MOVIE TIME!

## బంగారం' సాంగ్ రెస్పాన్స్ చాలా ఆనందాన్నిచ్చింది


బిగ్‌బాస్ ఫేమ్ డెమాన్ పవన్, రీతూ చౌదరి జంటగా నటించిన 'బంగారం' ఆల్బమ్ సాంగ్ విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. మెలోడీ, విజువల్స్, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండటంతో ఈ పాట ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. మొదటి నుంచి చివరి వరకు ఫీల్‌గుడ్ రొమాంటిక్ వైబ్‌తో సాగే ఈ పాటలో డెమాన్ పవన్, రీతూ చౌదరి స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా ఉండటంతో ఈ పాటను ప్రేక్షకులు మరింతగా ఆస్వాదిస్తున్నారు. ఈ పాటకు అఫ్రోజ్ అలీ సాహిత్యం అందించడంతో పాటు స్వరపరిచి ఆలపించారు.




## ఇంత పకడ్బందీగా ప్లాన్ చేసినా ఎలా లీక్ అవుతున్నాయి మైక్?



**వుదయం సినిమా:** ఎస్.ఎస్. రాజమౌళి – సూపర్‌స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి ఎంత జాగ్రత్త వహిస్తున్నా.. లీకుల బెడద మాత్రం వీడటం లేదు. తాజాగా ఈ మూవీ షూటింగ్ సెట్ నుంచి కొన్ని యాక్షన్ సీన్ల వీడియోలు సోషల్ మీడియాలోకి ప్రత్యక్షమై తీవ్ర కలకలం రేపాయి..బుధవారం లీకైన ఈ తాజా క్లిప్పింగ్స్‌లో మహేష్ బాబుకు సంబంధించిన కీలకమైన యాక్షన్ సన్నివేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ, అధికారికంగా ప్రమోషన్లు ప్రారంభించకముందే ఈ కీలక దృశ్యాలు బయటకు రావడంతో నిర్మాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## 'ది ప్యారడైజ్' టీజర్ రిలీజ్



**వుదయం సినిమా:** నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక 'పాన్-వరల్డ్' చిత్రం 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన లభించింది. పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌తో పాటు, చిత్రంలోని మొదటి పాట 'ఆయా షేర్' బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒడెల ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో, ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.ఎంతగానో ఎదురుచూస్తున్న ప్యారడైజ్ టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. "ఇక నుంచి ఈ జాగా ఎవరిది... ఈ దేశం ఎవరిది?" అనే నాని పవర్‌ఫుల్ డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్ మొదటి ఫ్రేమ్ నుంచే ప్రేక్షకులను 'ది ప్యారడైజ్' ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. హై-వోల్టేజ్ యాక్షన్, రక్తం చిందించే బ్లడ్‌బాత్ సీక్వెన్స్‌లు, ఇంటెన్స్ విజువల్స్‌తో ప్రతి క్షణం గూస్‌బంప్స్ తెప్పించేలా సాగింది.టీజర్‌లోని ప్రతి ఫ్రేమ్ భారీ స్థాయి విజువల్ గ్రాండియర్‌ను తలపిస్తుంది. ప్రతి షాట్‌లో శ్రీకాంత్ ఓడెల విజన్ గ్రాండ్ గా కనిపించింది. ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని ఓ కొత్త ప్రపంచాన్ని ఈ టీజర్ ఆవిష్కరించింది.నాని తన కెరీర్‌లో ఎన్నడూ కనిపించని రగ్డ్, ఫెరోషియస్ అవతార్‌లో ప్రేక్షకులను సర్ ప్రైజ్. జడలతో కనిపించిన ఆయన లుక్, కళ్లలోని క్రూరత్వం, బాడీ లాంగ్వేజ్, యాక్షన్‌లో చూపించిన ఇంటెన్సిటీ... ఇవన్నీ కలిసి ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే పాత్రను సూచిస్తున్నాయి.

## 'రామాయణ' ట్రైలర్

**వుదయం సినిమా:** రణ్‌బీర్ కపూర్ కథానాయకుడిగా, నితేష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ: పార్ట్ 1' ట్రైలర్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రామాయణ' ట్రైలర్‌కు అరుదైన ఘనత సాధించింది. 1 బిలియన్ వ్యూస్ దాటిన తొలి భారతీయ సినిమా ట్రైలర్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది.ట్రైలర్‌కు సినీ అభిమానులు, విమర్శకులు, సెలబ్రిటీలు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా భారీ స్థాయి విజువల్స్, వరల్డ్ క్లాస్ VFX, భావోద్వేగభరితమైన కథనం, అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా "Our Truth. Our History." అనే థీమ్ ప్రేక్షకులను బలంగా ఆకట్టుకుంది. భారతదేశపు గొప్ప ఇతిహాసాన్ని అత్యంత గౌరవంతో, ప్రామాణికంగా, భారీ స్థాయిలో తెరపై ఆవిష్కరించారని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు.ట్రైలర్‌లో మరో ప్రధాన ఆకర్షణ స్టార్ కాస్టింగ్. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ శక్తివంతమైన నటనతో ఆకట్టుకోగా, రావణుడిగా యష్ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. సీతగా సాయి పల్లవి తన హుందాతనం, అమాయకత్వం, భావోద్వేగాలతో ప్రశంసలు అందుకుంటున్నారు. శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ లుక్ కూడా మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఈ స్టార్ కాస్టింగ్ ట్రైలర్‌కు మరో పెద్ద బలంగా మారింది.సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రత్యేకంగా ప్రశంసలు వస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి VFX, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, గ్రాండ్ సినిమాటోగ్రఫీ, ఎమోషన్స్‌ను మరింత ఎలివేట్ చేసిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించాయని సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. దీంతో 'రామాయణ: పార్ట్ 1'పై అంచనాలు మరింత పెరిగాయి.టెక్నికల్‌గా మాత్రమే కాదు... భారతీయుల అత్యంత పవిత్రమైన ఇతిహాసాన్ని ఎంతో నిజాయితీగా, గౌరవంతో, అత్యున్నత స్థాయిలో తెరకెక్కించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. భక్తి, భావోద్వేగం, విజువల్ గ్రాండియర్‌ను అద్భుతంగా మేళవించిన ఈ ట్రైలర్ అన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పూర్తి సినిమాను థియేటర్లలో చూడాలనే ఆసక్తిని పెంచుతోంది.



## 'కొరియన్ కనకరాజు' కడుపుబ్బా నవ్వించే ఎంటర్‌టైనర్

**వుదయం సినిమా:** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్, నవ్వులు పంచే వినోదంతో గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుంది.

**కొరియన్ కనకరాజు కథ విన్నప్పుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

–ముఖ్యంగా ఇందులో ఉన్న ఎంటర్‌టైన్‌మెంట్ నాకు చాలా నచ్చింది. గాంధీ ఈ కథ చెప్పినప్పటి నుంచి నేను నవ్వుతూనే ఉన్నాను.

**మీ కటౌట్‌కి సరిపోయే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయనిపిస్తోంది కదా?**

–నిజానికి ఒక నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. నేను అన్ని రకాల పాత్రలు చేస్తాను. పొడవుగా ఉండే హీరోలు కామెడీ చేయకూడదనే ఒక అభిప్రాయం ఉంది.

**ప్రీమియర్స్ ఫుల్ అయ్యాయి. ఎక్స్‌ట్రా షోలు కూడా యాడ్ అవుతున్నాయి. ఇప్పుడు ఒత్తిడి తగిందా?**

–ఈ సినిమా షూటింగ్‌ను చాలా ముందుగానే పూర్తి చేశాం. పోస్ట్ ప్రొడక్షన్‌కు కూడా మాకు సరిపడా సమయం దొరికింది. సినిమా చాలా బాగా వచ్చింది. అందుకే ఇంత కాన్ఫిడెంట్‌గా ప్రమోట్ చేయగలిగాం.

**ప్రమోషన్స్ కూడా చాలా కొత్తగా చేశారు కదా?**

అవునండి. ఈ రోజుల్లో సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలంటే ప్రమోషన్స్ కూడా కొత్తగా ఉండాలి. అంతేకాదు, అవి సినిమా కంటెంట్‌కు కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ట్రైలర్ చూసిన తర్వాత కథ అంతా చెప్పేశారు అని కొందరు అన్నారు.

**సత్యతో మీ కాంబినేషన్ గురించి?**

–సత్యతో నాకు చాలా మంచి బాండింగ్ ఉంది. మా ఇద్దరం కలిసి చేస్తున్న మూడో సినిమా ఇది. సత్యను కేవలం కమెడియన్‌గా మాత్రమే చూడకూడదు. తనలో మంచి నటుడు కూడా ఉన్నాడు.

**కొరియన్ భాష నేర్చుకోవడం ఎలా అనిపించింది?**

–నాకు కొత్త విషయాలు నేర్చుకోవడం చాలా ఇష్టం. అందుకే నటుడిని అయ్యాను. కొత్త పాత్రలు చేయడం, కొత్త వ్యక్తిలా జీవించడం నాకు చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది.

**రెండు విభిన్న పాత్రలు చేయడం ఎలా అనిపించింది?**

–ఒక నటుడిగా ఇది నాకు చాలా ఛాలెంజింగ్ రోల్. రెండు విభిన్నమైన బాడీ లాంగ్వేజ్‌లు, రెండు భిన్నమైన మనస్తత్వాలు చూపించే అవకాశం రావడం చాలా సంతోషంగా అనిపించింది.నటుడిగా చాలా తృప్తిని ఇచ్చింది.

**మీకు ఫేవరెట్ జానర్ ఏది?**

– హ్యూమర్ , యాక్షన్ సినిమాలు చూడడం చాలా ఇష్టం.



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్

## 'అనకాపల్లి' ప్రీ రిలీజ్ ఈవెంట్

**వుదయం సినిమా:** భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాధరావు నక్కిన నిర్మించిన రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కిన ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఈ సినిమాని త్వరలోనే రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు బుధవారం నాడు అనకాపల్లిలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా..సోనూ సూద్ మాట్లాడుతూ .. ''అనకాపల్లి' సినిమా ఈవెంట్ కోసం ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. విక్రమ్, తారక్, సంధ్య అద్భుతంగా నటించినట్టు కనిపిస్తోంది. ఖగేష్ ఈ చిత్రాన్ని గొప్పగా తీసినట్టు అనిపిస్తోంది. అనకాపల్లి సినిమాని అనకాపల్లి ప్రజలు సపోర్ట్ చేయాలి. ఈ మూవీని థియేటర్లో చూసి పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ .. ''అనకాపల్లి' ఈవెంట్‌కు వచ్చిన సోనూ సూద్ గారికి థాంక్స్. ఆయన ఎంతో మందికి దేవుడు.





## 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా రూ. 50 కోట్ల గ్రాసర్ గా నిలిచింది

**వుదయం సినిమా:** కొబ్బరిమట్ట, హృదయ కాలేయం, కలర్ ఫొటో, బేబి వంటి చిత్రాలతో స్టోరీ రైటర్ గా, డైరెక్టర్ గా, ప్రొడ్యూసర్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు సాయి రాజేష్. ఆయన కథను అందించి ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ తో కలిసి నిర్మించిన తాజా చిత్రం "చెన్నై లవ్ స్టోరీ" ప్రేక్షకాదరణతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద 50 కోట్ల రూపాయల వసూళ్లను దాటి రెండో వారంలోనూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "చెన్నై లవ్ స్టోరీ" సినిమా విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు సాయి రాజేష్.– హృదయకాలేయం , కొబ్బరిమట్ట సినిమాల సమయంలో డైరెక్టర్ గా నా పేరు స్టీవెన్ శంకర్ అని పెట్టుకున్నా. స్టీవెన్ స్పీల్ బర్గ్ లోని స్టీవెన్, శంకర్ లోని శంకర్ తీసుకున్నదే స్టీవెన్ శంకర్. దర్శకుడిగా ప్రచార కార్యక్రమాల్లో నేను బయటకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉండేది. అమ్మా నాన్నలు పెట్టుకున్న పేరుతోనే మన కెరీర్ కొనసాగించాలి అని అనుకుని కలర్ ఫొటో టైమ్ లో సాయి రాజేష్ గా క్రెడిట్స్ లో పేరు వేసుకున్నాను. ప్రేక్షకులు స్టీవెన్ శంకర్ అనే పేరును మర్చిపోయారా అనుకునే టైమ్ లో మా "చెన్నై లవ్ స్టోరీ" సినిమాలో హీరో కిరణ్ క్యారెక్టర్ కు స్టీవెన్ శంకర్ అని పెట్టుకోవడం కలిసొచ్చింది. దీంతో ఇంకొంతకాలం ప్రేక్షకులు స్టీవెన్ శంకర్ పేరు గుర్తుపెట్టుకుంటారు. "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు నేను దర్శకత్వం వహించాలనే ఉద్దేశం లేదు. ఎందుకంటే నేను డైరెక్టర్ గా బేబి సినిమా హిందీ రీమేక్ వర్క్స్ లో ఉన్నాను. ఆ మూవీ షూటింగ్ కాస్త లేట్ అయ్యింది. ఈ సినిమా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతుండేవి. దర్శకుడిగా నా నెక్స్ట్ మూవీ ఆలస్యమైనా ప్రొడక్షన్ మాత్రం కంటిన్యూ చేయాలని ఉండేది.



## "సర్దార్ సర్వాయి పాపన్న" పోస్టర్ లాంఛ్

**వుదయం సినిమా:** బహుజన చక్రవర్తిగా కీర్తి పొందిన చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఆధారంగా దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి రూపొందించిన యానిమేషన్ మూవీ "సర్దార్ సర్వాయి పాపన్న". ఈ సినిమాను వి.జి.మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. దీపక్ న్యాతి నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ యానిమేషన్ మూవీ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చేవారం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – ఈ రోజు "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమా పోస్టర్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. దాదాపు 360 ఏళ్ల క్రితం బహుజన చక్రవర్తిగా వెలుగొందిన సర్దార్ సర్వాయి పాపన్న జీవిత కథతో వెంకటేష్ గౌడ్ దర్శక నిర్మాతగా ఈ చిత్రాన్ని రూపొందించారు. మా ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చే వారం ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమాను నేను చూశాను. మా వెంకటేష్ అద్భుతంగా రూపొందించాడు. సర్దార్ పాపన్న గొప్పతనం ఎక్కడా తగ్గించకుండా, ఆయన ఎన్ని పోరాటాలు చేశాడు, ఎంతమందిని ఒక్కటి చేయగలిగాడు, ఎన్ని కుట్రలను ఛేదించాడు.



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.